అమృతాంజనివారి
త్రామరమంధు
Amrutanjan
— అన్ని చర్మ వ్యాధులకు

DEPT. OF INFORMATION & PUBLIC RELATIONS
GOVT. OF ANDHRA PRADESH, HYDERABAD
NEWSPAPER RECORDS
FILE

ఆంధ్రపత్రిక

అమృతాంజనము
అన్ని చర్మవ్యాధులకు దివ్యౌషధము

The Andhra Patrika - Madras సంపుటం 45. సంచిక 141 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO గురువారం 21-8-1958 Reg. No. M. 1118 6 పుటలు 7 నయాపైసలు

లెబనాన్, జోర్డాన్‌లనుంచి విదేశీ సేనలు వైదొలగాలని భారత్ పట్టుదల

మద్రాసు విశ్వవిద్యాలయ స్నాతకోత్సవం—పట్టములు స్వీకరించిన విద్యార్థినులు

సమితిలోని ప్రతినిధికి ఆదేశం: శ్రీ నెహ్రూ వెల్లడి

తీర్మానం ప్రతిపాదిస్తే అమెరికా ఒప్పుకోదని డల్లెస్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 20: లెబనాన్, జోర్డాన్‌లనుంచి విదేశీ సైన్యాలను ఉపసంహరించాలని, ప్రధానంగా కోరవలసిందిగా సమితిలోని తమ ప్రతినిధికి భారతప్రభుత్వం ఆదేశం పంపినట్లు, ఇవాళ లోక్‌సభలో ప్రధానమంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ వెల్లడించారు.

"విదేశీ సైన్యాలు వైదొలగాలని ఖచ్చితంగా కోరని, లేదా అందుకు దోహదంకాని, తీర్మానం ఏదైనా సమితిలో వస్తే, మనం ఆమోదించేది లేదు" అని ప్రధానమంత్రి స్పష్టం చేశారు.

లెబనాన్‌నుంచి అమెరికన్ సేనలు, జోర్డాన్‌నుంచి బ్రిటిష్ సేనలు త్వరలో నిష్క్రమించాలని కోరుతూ భారతదేశం సమితిలో ప్రతిపాదించదలచిన తీర్మానాన్ని అమెరికా ఒప్పుకోదని, ఇది ఏమాత్రం తమకు అంగీకారయోగ్యంగా లేదని, విదేశాంగమంత్రి శ్రీ డల్లెస్ చెప్పినట్లు, సమితిలోని లాటిన్ అమెరికారాజ్యాల ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

ఆంగ్లో - అమెరికన్ సేనల ఉపసంహారం గురించి, సోవియట్ రష్యా ప్రతిపాదించిన తీర్మానంకన్నా, భారతీయ తీర్మానం చాలా ఘాటుగా ఉందని డల్లెస్ అభిప్రాయ పడ్డారట.

భారత పాక్ సరిహద్దు తగాదాలు

లోక్‌సభలో విదేశీ వ్యవహారాలపై చర్చకు ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ ఇవాళ సమాధానమిస్తూ, పశ్చిమాసియా సమస్యను, భారత పాకిస్తాన్ సరిహద్దు తగాదాలను ప్రస్తావించారు.

"పాకిస్తాన్ ప్రధానమంత్రితో మంచిగా కలుసుకుంటాను. సరిహద్దు తగాదాలు తేలిపోతాయని, కొండంత ఆశే లేకపోయినా, ఏదో కొంత ఆశ ఉంది. ఏదోకొంత సాధించగలనే ఆశే నాకెల్లప్పుడూ ఉంది. ఈ సమావేశం గురించిగాని, మరే సమావేశం గురించిగాని నా ఆశే సంగతి ఎలా ఉన్నా, మన ప్రభుత్వమూ మన దేశమూ, ఎటువంటి పరిస్థితిలోనూ ఎడవాడలాలని విధానం ఒకటే ఉంది. పాకిస్తాన్‌తో స్నేహసంబంధాలు కలిగి ఉండటమే ఆ విధానం లక్ష్యం" అని శ్రీ నెహ్రూ అన్నారు.

పదేపదే జరుగుతున్న సరిహద్దు సంఘర్షణలు క్రమేపీ తగ్గిపోగలవని ఆశిస్తున్నానని శ్రీ నెహ్రూ అన్నారు. తూర్పు సరిహద్దున పడమటి సరిహద్దున జరుగుతున్న సంఘర్షణలలో లేదా ఉందన్నారు. "పశ్చిమ సరిహద్దున ఉభయ సైన్యాలూ ఒకదానికొకటి ఎదురుగా మోహరించి ఉన్నాయి. తూర్పు సరిహద్దున అటువంటి సైనిక సంచలనమేమీ లేదు. కేవలం పోలీసు దళాలుమాత్రమే ఉన్నాయి. ఎప్పుడైనా సైన్యాల కదలిక జరిగి ఉంటే అవి చిన్న చిన్న సైనిక పటాలాలు మాత్రమే" అని ప్రధాన మంత్రి వివరించారు.

తూర్పు సరిహద్దున అదే పనిగా సంఘర్షణలు జరుగుతున్నందున, ఆ ప్రాంతం ప్రజలు మనస్థయిర్యంకోల్పోతున్నారంటూ సభ్యులు చేసిన ప్రకటనలు తనకు సమ్మతం లేదని శ్రీ నెహ్రూ అన్నారు. "ఏ కొద్దిగా కాల్పులు జరిగినంతమాత్రాన మన ప్రజలు ధైర్యం కోల్పోతున్నారనడం పొరపాటు. ఇది కేవలం తప్పిదం. కొద్ది కాల్పులకే ప్రజలు జడిసి స్థైర్యం కోల్పోయినట్లయితే, ఇటువంటి కాల్పులకు ఎంతో త్వరగా అలవాటుపడితే అంతమంచిది" అని ప్రధానమంత్రి అన్నారు.

మన సరిహద్దులను కటుదిట్టంగా రక్షిస్తున్నామని హామీ ఇచ్చారు.

పంచశీల

పంచశీల విధానం భగ్నమైపోయిందంటూ నిన్న ఆచార్య కృపలాని చేసిన విమర్శకు ప్రధానమంత్రి సమాధానమిస్తూ పంచశీలను అంటే పాటించి పడుతున్నామని చెప్పినవారు ఆ ఆదర్శాలను భగ్నం చేసినమాటపూర్తిగా యథార్థం. అయితే అంతమాత్రాన సత్యం అవత్యంగాను, మంచి ఆదర్శం చెడు ఆదర్శంగాను మారిపోదు. పంచశీల విధానాన్ని ఆమోదించని దేశాలు కూడా ఈ విధానాన్ని ఎంతో మెచ్చుకొన్నాయి" అని సమర్థించారు.

(6 వ పేజీ చూడుడు)

లెబనాన్ స్వాతంత్ర్య రక్షణకు హామీ అవసరం

విదేశాలజోక్యం గర్హిస్తూ మాలిక్ సూచన

సమితి ప్రత్యేక సమావేశంలో ఏడుదేశాల తీర్మానం ప్రతిపాదన

న్యూయార్క్, ఆగస్టు 19: లెబనాన్ స్వాతంత్ర్యానికి భంగం కలిగే ప్రమాదం ఉన్నదనే భయం లెబనాన్‌లో వ్యాపించినదని సూచిస్తూ, లెబనాన్ స్వాతంత్ర్య రక్షణకు తగు హామీ ఇచ్చి ఆ భయాన్ని తొలగించడం అవసరమని లెబనాన్ విదేశాంగమంత్రి డాక్టర్ ఛార్లెస్ మాలిక్ ఈ రోజున ఐక్యరాజ్యసమితి ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో చెప్పారు.

విదేశాల జోక్యం లేకుండా లెబనాన్ ప్రజలు యథేచ్ఛగా తమ సమస్యలు పరిష్కరించుకోనడానికి అవకాశం కల్పించాలని డాక్టర్ మాలిక్ విజ్ఞప్తిచేశారు.

కార్య ఉపవిదేశాంగమంత్రి శ్రీ హాన్స్ ఎంగెన్ ఈ వేళ ఏడుదేశాల తరఫున అధికారిత్వాన్ని ఒక తీర్మానం ప్రవేశపెట్టారు. "ఆ తీర్మానం ప్రాథమికంగా పశ్చిమాసియా విషయంలో సమితి వ్యవహరించగల" దని ఆయన చెప్పారు.

పశ్చిమాసియాలో విప్లవం

డాక్టర్ ఛార్లెస్ మాలిక్ ఇంకా ఇల్లా చెప్పారు:

"పశ్చిమాసియాలో ఈనాడు విప్లవం చెలరేగుతున్నట్లు గోచరిస్తున్నది. ఇది చరిత్రాత్మకమైన విప్లవం. ఇదివరకు ఏనాడో సంభవించి ఉండవలసినది.

"పశ్చిమాసియా ప్రజల జీవనానికి సంబంధించిన అన్ని రంగాలపైన ఈ విప్లవం ప్రభావం ఉన్నది. ప్రజాజీవితం రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా మేధా విషయికంగా దానితో పెనవేసుకొనిఉన్నది. ఆఖరికి ప్రజల ఉద్రేకాలుకూడా మార్పు చెందినవి.

"సహజంగానే ఈ మహావిప్లవం ఏ విధంగా రూపొందేది, ఏయేమార్గాలు అనుసరించేది, ఏలక్ష్యాలసాధనకు పూనుకొనేది, ఏలాంటివాక్కులు సంపాదించడానికి ఏభావాలు వ్యాప్తం చేయడానికి యత్నించేది తెలుసుకోవాలంటే ఆసక్తి తితిమ్మా ప్రపంచానికి ఉన్నది.

"పశ్చిమాసియాలో విప్లవం మూలంగా అంతర్జాతీయ రంగంలో సంభవించే పరిణామాలను విశ్వరాజ్య సమితి పరిశీలించి బూనుకొనడం నిజంగా తగి ఉన్నది.

"ప్రపంచమంతటికీ ప్రధానమైన పశ్చిమాసియా ప్రాంతంలో లెబనాన్ ఏవాడూ తన జైశిష్ట్యాన్ని కాపాడుకొంటూ స్వతంత్రంగా ఉన్నది.

"లెబనాన్ స్వాతంత్ర్యానికి పొర్వభౌమాధికారానికి భంగం కలిగే ప్రమాదం ఉన్నదనే భయం లెబనాన్‌లో అధికంగా ఉన్నది. ఈ భయాన్ని తొలగించమనే మేము కోరుతున్నాము.

"ఈలాంటి భయానికి ఆధారమేమీ లేదని వాదించడంవల్ల ప్రయోజనం లేదు. ఆధారం ఉన్నా లేకపోయినా భయం ఉన్నమాట వాస్తవం. ఈ భయానికి లోనయినవారు దానికి తగిన ఆధారాలు ఉన్నవనే విశ్వసిస్తున్నారు. తమ భయానికి గల కారణాలు ఏమిటో వారు స్పష్టంగా వివరించగలరు.

"లెబనాన్ స్వాతంత్ర్యానికి భంగం కలుగకుండా చూడడానికి, విదేశాల జోక్యంలేకుండా లెబనాన్ ప్రజలు యథేచ్ఛగా తమ సమస్యలు పరిష్కరించుకోనే అవకాశం కల్పించడానికి, ఒక రెవరో ముమ్మల్ని నిర్బంధంగా మేముకోరే మార్గానికి భిన్నమైన మార్గం అనుసరించేటట్లు చేయకుండా నిరోధించడానికి తగుహామీ ఇవ్వడం ప్రపంచ దేశాలకు సాధ్యమైన విషయమా?

"ఇది సాధ్యమని మేము తలచడం లేదు. అది నిజమైతే స్వతంత్రదేశంగా లెబనాన్ మనుగడకు ప్రమాదం వాటిల్లదనే నమ్మకం ప్రజలకు చేకూరేటట్లు చేయడం అవసరం.

"అది జరిగేవరకు చిక్కులు తొలగిపోవు. అది జరిగేవాడు లెబనాన్ ప్రజలలో ఒక్కరుకూడా దక్షిణ మార్గాన్ని కాని వామమార్గాన్ని కాని అనుసరించరు. లెబనాన్ ప్రజలందరు పరస్పర సహకారంతో నిర్మాణాత్మకమైన కృషి సాగించడానికి పూనుకొంటారు. అవాడు సామరస్యంతో ఒండొకరులతో కలసిమెలసి జీవించడం కన్న మార్గాంతరం లేదని మేమందరము గుర్తించగలము."

నార్వే ప్రతినిధి ప్రసంగం

ఏడుదేశాల తీర్మానాన్ని ప్రవేశపెట్టుతూ నార్వే ప్రతినిధి శ్రీ ఎంగెన్ ఇలా చెప్పారు. "ఈ తీర్మానం ముందంజ వేయడానికి తోడ్పడుతుంది. దానిలో ఒకరి చర్యలను మన్నించే ప్రతిపాదన కాని, ఒకరి చర్యలను గర్హించే ప్రతిపాదన కాని లేదు. ఇది మధ్యేమార్గం అనుసరిస్తున్నది. ఈమార్గం అనుసరించితేనే నిర్మాణాత్మకమైన కృషి చేయడానికి సమితికి సదవకాశం లభిస్తుంది. ఇంతకన్న మార్గంలేదు.

"సమితి జరిపే చర్యకు ఈ తీర్మానం ప్రాతిపదికగా ఉపకరించగలదు.

"పశ్చిమాసియా పరిస్థితిలో సంబంధమున్న అన్ని పక్షాలవారితో రాయబారాలు, జరిపి, సమితి నిబంధనల ప్రకారం తీర్మానం నెగడానికి చాలి

(4 వ పేజీ చూడుడు)

అహమ్మదాబాద్‌లో 'మృతవీరుల' స్మారకచిహ్నాలు

పునఃప్రతిష్ఠకు కార్పొరేషన్ ఆమోదం: మేయర్ రాజీనామా

అహమ్మదాబాద్, ఆగస్టు 19: కాంగ్రెస్ భవనానికి ఎదురుగా ట్రాఫిక్ సర్కిల్‌లో 'మృతవీరుల' స్మారక చిహ్నాలను ప్రతిష్ఠించటానికి, నగరపాలక సంఘం, మహాగుజరాత్ జనతా పరిషత్తుకు అనుమతి యిచ్చింది. ఇట్లా ఏకగ్రీవంగా తీర్మానించిన కొద్ది నిముషాల్లోనే, అహమ్మదాబాద్ నగరపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ చినూభాయ్‌చిమన్‌లాల్, నేటి సాయంత్రం, తమ పదవికి రాజీనామా యిచ్చారు.

బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చవాన్ క్రిందటి వారం యిక్కడికి వచ్చినప్పుడు ఒక ప్రకటన చేస్తూ ఒకవేళ నగరపాలక సంఘం ఆమోదించినప్పటికీ గూడా బహిరంగస్థలంలో స్మారక చిహ్నాలను నెలకొల్పటానికి ప్రభుత్వం అనుమతించదని స్పష్టం చేశారు.

ఈ నెలకిన పరిషత్తు ప్రతిష్ఠించిన స్మారక చిహ్నాలను తొలగించవలసిన ప్రభుత్వ చర్యను ఖండిస్తూ, యీ చర్య తమ హక్కులు, విధులలో జోక్యం చేసుకోవటమేనని నగరపాలక సంఘం తీర్మానించింది. సంఘం హక్కులకు విరుద్ధంగా, ముఖ్యమంత్రి చేసిన సవరణకు, యీ నిర్ణయం జవాబని చాలమంది సభ్యులు చెప్పారు.

1956 ఆగస్టులో మహాగుజరాత్ ఆందోళన సందర్భంలో మరణించిన వారి స్మారకార్థం, ఒకజయ సంభాన్ని నెలకొల్పాలని గూడా నగరపాలక సంఘం నిశ్చయించింది.

ట్రాఫిక్ సర్కిల్ స్మారక చిహ్నాన్ని ప్రతిష్ఠించటానికి నగరపాలక సంఘం అధ్యక్షుడు, యీ నెలారంభంలో, జనతా పరిషత్తుకు అనుమతి నిరాకరించారు. వీరు యివాళ తమ రాజీనామా లేఖను, కమిషనర్ శ్రీ కె. యమ్. కాంతాలాకు పంపించారు.

నగరంలో నిరంతర కట్టలాటకి దారితీసే స్మారక చిహ్నాన్ని నెలకొల్పటం, సముచితమైన పనికాదని తెలుపుతూ, శ్రీ చినూభాయ్, తరువాత ఒక ప్రకటన చేశారు.

పొరబడినవారిని సంబంధించిన బాధ్యతలను, రాజకీయులకు అతీతంగా భావించి పనిచేసే ప్రధాన ఉద్దేశ్యంతో తమ జాగరిక పక్షాన్ని ఏర్పాటు చేయటం జరిగిందంటూ, ప్రస్తుత అంశంపై అధిక సంఖ్యాకులతో అంగీకరించలేనని వీరు పేర్కొన్నారు.

జాగరిక పక్ష సభ్యులందరితోపాటు ముగ్గురు ప్రతిపక్ష సభ్యులు గూడా, యీ తీర్మానాలను ఆమోదించారు.

అహమ్మదాబాద్‌కు వాలంటీర్లు

బొంబాయి, ఆగస్టు 19: అహమ్మదాబాద్‌లో మహాగుజరాత్ జనతా పరిషత్తు ప్రారంభించిన సత్యాగ్రహంతో ఏకీభవిస్తూ, అందులో పాల్గొనటానికి స్వచ్ఛంద సేవకులను పంపాలని, సంయుక్త మహారాష్ట్ర సమితి కేంద్రసంఘం యివాళ సాయంత్రం నిర్ణయించింది. మొదటిజట్టు యీ 21 న అహమ్మదాబాద్‌కు బయలుదేరివెళ్తుంది. ఇందులో అంతా మహిళలే ఉంటారు.

అహమ్మదాబాదులో 'మృతవీరుల' స్మారకచిహ్నాన్ని పడగొట్టి, కోట్లకొలది గుజరాతీలు, మహారాష్ట్రుల భావాలను గాయపరచటం మహాగుజరాతీ ఉద్యమ వాయకులకు తమ యిష్టానుసారం ఒక స్మారకచిహ్నాన్ని ప్రతిష్ఠించుకోటంలో అహమదాబాద్ ప్రజలకుగలహక్కును కాలదన్నటం అనుచితమని తెలుపుతూ యీ చర్యలను పునర్విమర్శించుకోవలసిందిగా సమితికేంద్ర సంఘ సమావేశం ప్రభుత్వాన్ని కోరింది.

మృతవీరుల స్మారకచిహ్నాన్ని పునరుద్ధరించాలన్న మహాగుజరాత్ జనతా పరిషత్తు కోరికను పూర్తిగా సమర్థిస్తూ, అహమ్మదాబాదులో జరిగిన పోలీసు కాల్పులను, కర్ఫ్యూ, తదితర ఉత్తరువులను మహారాష్ట్రసమితి ఖండించింది.

యాజ్ఞిక్ విచారణ

అహమ్మదాబాద్, ఆగస్టు 19: నగరంలో విధించిన కర్ఫ్యూ, తదితర నిషేధాజ్ఞలను ఉల్లంఘించినవారి ఆరోపణలపై, శ్రీ ఇందూలాల్ యాజ్ఞిక్, మరో ఆరుగురిపై విచారణ జరుపుతున్న మేజిస్ట్రేటు శ్రీ యమ్. పి. షా, తీర్పును రేపటికి వాయిదా వేశారు.

మద్రాసు విశ్వవిద్యాలయ స్నాతకోత్సవం—స్నాతకోపన్యాసం రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్. ఇచ్చారు- వారి పక్కన ఉపాధ్యక్షుడు డా॥ ఎ. లక్ష్మణస్వామి ముదలియార్లు.

భారతదేశం అప్పులు తీర్చలేని దుస్థితిలో లేదు

బ్రిటిష్ పత్రికల ప్రచారంపై వ్యాఖ్య

లండన్, ఆగస్టు 19: అప్పులతో తలమునకలై తీర్చలేక సతమతమవుతున్నందున భారతదేశం పరువు నిల్పడానికి 10 కోట్ల పౌండ్ల దాకా బ్రిటన్ ఋణసహాయం చేయదలచిందని నిన్న 'న్యూస్ క్రానికల్' పత్రికలో వెలువడ్డ వార్తను ఇక్కడ ఎవరూ నమ్మడం లేదు.

'భారతదేశానికి ఇప్పుడు 28 కోట పౌండ్ల దాకా స్టర్లింగ్ బంగారం నిల్వ ఉంది. అటువంటప్పుడు బాకీలు తీర్చలేక పోవడమన్నది ఉంది. వచ్చే వారమే భారతదేశానికి ఈఋణస్థితి దాపురించబోతుందని, ప్రతిష్ఠ కాపాడటానికి బ్రిటన్ సహాయపడుతుందని అంటే అది మరీ నమ్మశక్యం గాని విషయం. భారతదేశానికి స్టర్లింగ్ బంగారం నిల్వలు కొండలవంతి ఉన్నాయి. ఇంతకన్న తక్కువ నిల్వలతోనే ఆసేదేశాలు అంతర్జాతీయ వ్యాపారం సాగిస్తున్నాయి" అని లండన్ వరాలవారు వ్యాఖ్యానించారు.

"వచ్చే సంవత్సరం జూన్ నాటికైనా, భారతదేశం ఇవ్వ తేలే బాకీలను ఇవ్వలేని ప్రమాదం ఉండదు. తానివ్వ తేలే బాకీలకన్నా, తన దగ్గ ఉన్న నిల్వలు ఎక్కువే. అయితే ఇయ్యటి వారి సహాయం లేకపోయినా తేలే భారతదేశానికి యిప్పుడున్న నిల్వలతో మిగిలేది ఆశే ఉండదు. ఇదే అసలు ప్రమాదం.

"28 కోట్ల జూన్ స్టర్లింగ్ నిల్వలు ఉన్నా ఇందులో కోట్ల వరకూ మాత్రమే భారతదేశం వాడుకోవచ్చు. తతిమ్మాది, ప్రస్తుతపు కానవ నిబంధన ప్రకారం, ద్రవ్యమూలానికి అండగా ఉంచుకోక తప్పదు. అయితే కానవాన్ని, నిబంధనలను మార్చుకొని,

(6 వ పేజీ చూడుడు)

అణ్వస్త్రపరీక్షల కంట్రోలు

జనీవా సభలో ఏకాభిప్రాయం

జెనీవా, ఆగస్టు 19: అణ్వస్త్ర పరీక్షల నిషేధం విషయంలో కంట్రోలువిషయమై జెనీవాలో సమావేశం అవుతున్న ఐరోపా ప్రాక్పశ్చిమరాజ్యాల నిపుణుల మధ్య సంపూర్ణమైన ఏకీభావం కుదిరినట్లు విశ్వసనీయులైనవారి ద్వారా తెలుస్తోంది.

ఇప్పటికి ఏడువారాలనుంచి ఈ నిపుణులు సమావేశం అవుతూ ఈ పరీక్షల అదుపు విషయమై ఆలోచిస్తున్నారు. ఈ ఆలోచనలు ఫలప్రదం అయినాయనీ, రేపు శుక్రవారం వారు తాము అంగీకరించిన కంట్రోలు పద్ధతిని వివరిస్తూ వీరు ఒక ప్రకటన చేస్తారని ఈ వరాలవారు చెబుతున్నారు.

నేడు ఈ నిపుణులు 80 నిముషాల పాటు సమావేశమై కంట్రోలు నిబంధనలను ఉల్లంఘిస్తే ఎట్లా కనుక్కోవచ్చునో, ఆ విషయాలను గూర్చి చర్చించారు. అట్లా ఉల్లంఘించిన సందర్భాలను పసిగట్టగల పద్ధతులను ఆమోదించారు.

విదేశీ ద్రవ్యంకోసం రైల్వే పథకాల మార్పు

దాదాపు రూ 34 కోట్ల పొదుపు

(ఆంధ్ర పత్రిక విలేఖరి)

న్యూఢిల్లీ ఆగస్టు 20: రైల్వే అభివృద్ధి పథకాలను కొన్నింటిని ప్రస్తుతానికి మానుకుంటున్నందువల్ల 34 కోట రూపాయలు దాకా విదేశీద్రవ్యం రాశితి అవుతోంది.

ఇందులో 8 కోట్ల రూపాయల దాకా బ్రిడ్జిలను విద్యుతీకరణాలను, కొనడం తగిస్తుందువల, 11 కోట 50 లక్షల దాకా డీసెల్ ఇంజన్లను క్రేనేను పిన్నలింగ్ పరికరాలను కొనడం వాయిదా వేసుకున్నందువల్ల కలిపిపస్తోంది.

రైలు మార్గాలను విద్యుద్వంతరం చేయడం నిమిత్తం పెట్టుకున్న కార్యక్రమాలలో కొన్ని కొన్ని మార్పులు చేసినందువల్ల 9 కోట్ల రూపాయలు, ఉక్కు దిగుమతులను తగించుకుంటున్నందువల్ల 8 కోట్ల 50 లక్షలు మిగులుతుంటుంది.

డిల్లీకి రాష్ట్రపతిరాక

న్యూఢిల్లీ, ఆగస్టు 19: మద్రాసు, మైసూరు రాష్ట్రాలలో 15 రోజుల పాటు పర్యటించి, రాష్ట్రపతి ప్రసాద్ నేటి సాయంకాలం రాజధాని చేరారు.

జకర్తా, ఆగస్టు 19: అమెరికానుండి వ్యాపారసరళిలో ఆయుధాలను కొన్నట్లు ఇండొనీషియా అధికారులు నేటిరాత్రి ప్రకటించారు.

లెబనాన్‌లో అమెరికా సైన్యం

త్వరలో మరోపటాలం ఉపసంహరణ

బెయిరూట్, ఆగస్టు 19: అమెరికన్ సైన్యంలో ఎనిమిదవ దళానికి చెందిన మొదటి పటాలం కొద్దిరోజుల్లో లెబనాన్ నిడిచిపోతుందని అమెరికన్ సైనిక వరాలవారు ఇవాళ చెప్పారు.

క్రితం వారం 1800 మంది సైనికులున్న ఒకపటాలం లెబనాన్‌నుంచి వెళ్ళిపోయి అరవ నౌకాదళం మూలబలంలో చేరింది. కొద్దిరోజులలో వెళ్ళబోయే ఈ పటాలంలో కూడా ఇందరుఉన్నారు. ఈపటాలం నిష్క్రమించిన అనంతరం కూడా లెబనాన్‌లో ఇంకా 11 వేల సైన్యం మిగిలి ఉంటుంది.

లెబనీస్ ప్రతిపక్ష నాయకుడైన మారోఫ్‌సాద్ అనుయాయులు నిన్న సిదాన్‌వద్ద సంఘర్షణలో పి. పి. ఎస్ పార్టీ అనుయాయుల్ని ముగ్గురిని చంపారు.

ఈ పి. పి. ఎస్ పార్టీ సభ్యులు క్రిందటివారం కమాల్ జంబాత్ నాయకత్వాన ప్రభుత్వం తిరుపున తిరుగుబాటు ద్వారాతో పోరాటం సాగించారు.

స్వాతంత్ర్యోత్సవాలు

నాగార్జున సాగరంవద్ద

హైదరాబాదు, ఆగస్టు 19:— స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంలో నాగార్జున సాగరం డామ్‌వద్ద సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ ఏ. చిల్లాని పతాకోత్సవం చేశారు. ఆ తరువాతి, ముఖ్యమంత్రి, గవర్నరు సందేశాలను చదివారు. పిల్లలకు మిఠాయి పంచిపెట్టారు.

శ్రీ వెంకటచలపతి మాస్టర్ విజయవాడలో పేదలకు అన్నదానం కార్యక్రమాన్ని కలెక్టరు భార్య ప్రారంభించారు. సాయంకాలం అటల పోటీలు జరిగినవి.

విజయవాడలో

నాటుబాగాయి వర్తక సంఘ కార్యాలయంలో శ్రీ జె. వెంకటనారాయణ పతాకోత్సవం జరిపారు. పిల్లలకు మిఠాయిపంచిపెట్టారు. సంఘసభ్యులకు తేనేటి విందు ఏర్పాటు చేశారు. పట్టణ హోమ్యోపతి వైద్య సంఘ కార్యాలయంలో డా॥ గాదిరాజు వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఉత్సవం జరిగింది. డా॥ జావిలాల శ్రీనివాసమూర్తి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పిల్లలకు మిఠాయిలు, పెద్దలకు పండ్లు పంచిపెట్టారు. కార్యదర్శి సూర్య ప్రకాశరావు వందన సమర్పణం చేశారు.

* * *

అప్పుమ్మ స్మారక హరిజన మాధ్యమిక పాఠశాలలో హరిజన విద్యార్థినీ వసతి గృహం బాలికలు పాటలు పాడారు. ఆంధ్ర హరిజన సేవాసంఘ కార్యదర్శి శ్రీ వి. నరసింహారావు జాతీయ జండా ఎగురవేశారు. సభకు శ్రీ నరేంద్ర వెంకట సుబ్బయ్య అధ్యక్షత వహించారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఆదంట సత్యనారాయణ, తదితర ఉపాధ్యాయులు పాల్గొనారు. హరిజన బాలికల వసతిగృహం మేనేజరు శ్రీమతి వేముల శ్యామలాదేవి బాలబాలికలకు మిఠాయి పంచిపెట్టారు. హరిజన బాలుర వసతి గృహంలో కూడా ఉత్సవం జరిగింది.

* * *

కాశీశ్వరరావు మార్కెటులోని శ్రీ సత్యనారాయణ స్వామి కూరగాయలచిల్లర వర్తక సంఘంలో స్వాతంత్ర్యదినోత్సవం జరిగింది. పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ జంధ్యాల దక్షిణామూర్తి జండా ప్రతిష్ఠాపన చేశారు. ప్రజలకు మిఠాయి, పండ్లు, ఫలహారములు, పంచిపెట్టారు.

రేపల్లెలో

పురపాలక సంఘ కార్యాలయంవద్ద శ్రీ వెన్నం వెంకట కృష్ణారావు జాతీయ జండా ప్రతిష్ఠించారు. కమిషనరు శ్రీ బి. జయరామ్ పిల్లలకు పంచదార బిళ్లలు పంచిపెట్టారు. తాలూకా కాంగ్రెసు కార్యాలయంలో కాంగ్రెసు నాయకుడు పి. సీతారామయ్య జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అక్కడనుంచి రైలుపేటలోని నెహ్రూ చౌక్ వద్ద తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పనకా కోటయ్య జాతీయజండా ప్రతిష్ఠించారు. అక్కడనుంచి తాలూకా కళాశాలలో జరిగిన బహిరంగసభకు మండలకాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వజినూడి వాసుదేవ జవహరరావు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు కాండూరి సీతారామయ్య, పనకా కోటయ్య ప్రసంగించారు.

కావూరులో

శ్రీ తిలక్ జాతీయ నవీన విద్యాలయం బాలబాలికలు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు ఉత్సవం జరుపుకున్నారు.

వినయాశ్రమ ధర్మకర్తలు శ్రీ తుమ్మల బసవయ్య, శ్రీమతి తుర్గాంబ జండా వందనమొనర్చారు. శ్రీ బసవయ్య జాతీయ జండాను ఎగురవేశారు. శ్రీమతి దుర్గాంబ ఉత్సవ విశిష్టతను వివరించారు. సారస్వతి సంఘాధ్యక్షుడు వందన సమర్పణ చేశారు. బాలబాలికలకు మిఠాయి పంచారు.

మద్దివేడులో

శ్రీ యన్. జి. వెంకటసుబ్బయ్య శెట్టి అధ్యక్షతను బహిరంగ సభ జరిగింది. స్వాతంత్ర్య సమరస్మరణ శ్రీ బురాన్ ఖాన్ మాట్లాడారు. శ్రీయుతులు యన్. ఆర్. సి. వీరప్పశెట్టి, జే. గురువాచారి, యన్. వేంకటేశ్వర్లు తదితరులు కూడా ఉపన్యసించారు. బాలబాలికలకు మిఠాయి పంచిపెట్టారు. హరిజన విద్యార్థులకు వస్త్రదానము చేశారు.

రాజమండ్రిలో

రెడ్‌క్రాసు సంఘం అధ్యర్యాన నెహ్రూ నగర్‌లో ఉత్సవము జరిగింది. జిల్లా జడ్జి శ్రీ ఎ. డి. వి. రెడ్డి పతాకాన్ని ఎగురవేశారు. శ్రీయుతులు పి. సూర్యనారాయణ, యస్. కలిముల్లాపాషా పిల్లలకు మిఠాయి పంచారు. సేవాకేంద్రంలో శ్రీ ఎ.డి. వి. రెడ్డి అధ్యక్షతన పతాకోత్సవము జరిగింది. శ్రీ మతి వుండవల్లి లక్ష్మీసుబ్బారావు పిల్లలకు మిఠాయి పంచారు. గోపం రక్షణ పేటలో గోతమి జీవకారుణ్య సంఘం ఆవరణలో పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ బమ్మిడిశెట్టి వందన పతాకోత్సవము జరిపారు. శ్రీ మంచిరాజు చంద్రశేఖరం ఉపన్యసించారు. జాలరులు, చేపల వర్తకులు జరిపిన పుష్పసంబరాలలో శ్రీ మంచిరాజు చంద్రశేఖరం పతాకోత్సవం జరిపారు. నగరంలోని ఐదు మండలముల కాంగ్రెసువారు ఉత్సవం జరుపుకున్నారు. విక్టోరియా బాలికా ప్రాథమిక పాఠశాలా విద్యార్థినులు నృత్యం చేసారు. జాతీయగీతాలను పాడారు. శ్రీ కొవ్విడి లింగరాజు ఉపన్యసించారు. శ్రీమతి కాశీభొట్లవెంకటరమణమ్మ పతాకాన్ని ఎగురవేశారు. వాణిజ్యమండలి భవనంలో అధ్యక్షుడు శ్రీ దేవతి రామమోహనరావు అధ్యర్యాన పతాకోత్సవము జరిగింది. గోదావరి కళల వర్తక సంఘ ఉత్సవానికి శేర్ మణి లాల్ హరిజీవన్ అధ్యక్షత వహించారు. శ్రీ గాదిరామయ్య పతాకోత్సవము జరిపారు. శ్రీ జి. యస్. చలపతిరావు వందనసమర్పణ చేసారు.

* * *

ప్రజాపార్టి రాజమండ్రి అధ్యర్యాన తుమ్మలాపా గాంధీవిగ్రహమువద్ద, గోకవరం బస్సుస్టాండులోని గాంధీజీ ప్రతిమవద్ద, రామచంద్రరావుపేటలోని మీనాక్షి చేకరీవద్ద, కంబాలుపేటలో పెట్రోలుబంకువద్ద, డాక్టర్ వంకవేటి వెంకట్రామ దీక్షితులు పతాకావిష్కరణోత్సవము జరిపారు. శ్రీయుతులు తెన్నేటి రామశేంకరం, శ్రీపాదపటాభి, ఇందు శ్రీ రాములు, నేమాని కొండయ్య కార్యక్రమాలలో పాల్గొన్నారు. బాలబాలికలకు మిఠాయి పంచిపెట్టారు.

కాకినాడలో

జిల్లాకలక్టరు కార్యాలయములోను, జిల్లా మున్సిఫు కోరు ఆవరణలోను, పురపాలక సంఘ పుస్తకాలయములోను ఉదయం జాతీయపతాకాలను ఆవిష్కరించారు. ఇంజనీరింగు కళాశాల అధ్యర్యమున "స్పోర్టు పెవిలియన్"కు ప్రారంభోత్సవము జరిగినది. జిల్లా కలక్టరు శ్రీ ప్రతాపరెడ్డి ఈ ఉత్సవాలకు అధ్యక్షత వహిస్తూ, "పెవిలియన్"కు ప్రారంభోత్సవము చేశారు. శ్రీ పి. వి. రెడ్డి నివేదిక సమర్పించారు. కళాశాల ప్రధానాధ్యాపకుడు శ్రీ పి. వి. ఎల్. రావు అతిథులకు స్వాగతము చెప్పారు. విద్యార్థి సంఘం అధ్యక్షుడు శ్రీ ఎం. వి. ఎస్. రెడ్డి కృతజ్ఞత తెలిపారు. కార్యదర్శి శ్రీ టి. డి. పద్మారావు వందనసమర్పణచేశారు. పురపాలక సంఘ ఆవరణలో జరిగిన ఉత్సవంలో పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. శ్రీ దంటు భాస్కరరావు పతాకావిష్కరణ చేసారు. పిల్లలకు మిఠాయి పంచిపెట్టారు. అటవీ కార్యాలయం స్టేటుబ్యాంకు, సెటిల్ మెంటు కచేరీ మొదలైన చోట్ల పతాకావిష్కరణోత్సవములు జరిగాయి. మెకారన్ ఉన్నత పాఠశాలవద్ద ప్రధానోపాధ్యాయుడు శ్రీ కేవానందం, పురపాలకోన్నత పాఠశాలవద్ద పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ వాడ్రేవు సత్యనారాయణమూర్తి జాతీయ పతాకాలు ఎగురవేశారు.

విశాఖపట్నంలో

ఆంధ్ర బాలానంద సంఘం అధ్యర్యాన "మెహానిక్ లాడి"లో ఉత్సవం జరిగింది. శ్రీ కంబాళి సర్వేశ్వరశాస్త్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, ఉత్సవ ప్రాముఖ్యాన్ని తెల్పారు. సాయంత్రం వినోద ప్రదర్శనములు ఏర్పాటయ్యాయి. సభకు డాక్టరు పి. తిరుమలరావు, అధ్యక్షత వహించారు. శ్రీయుతులు వంకాయల లక్ష్మణరావు, గ్రంథి మంగరాజు ప్రసంగించారు. సంఘ కార్యదర్శి శ్రీ కరిమెళ్ళి వెంకట సీతారాం వక్తలను బాల బాలికలను పరిచయం చేశారు.

* * *

కమారి బి. లక్ష్మీకాంతం, బి. సూర్యాకాంతం, వి. శ్యామల, బి. సాయిసుధ, బి. కనకలత, వి. సుగుణ, కె. మణి. యస్. సత్యవతి, కె. దేవకి, వి. విజయ, వి. శ్యామల, యమ్. భారతి, డి. మణి, అరుణ, చిరంజీవులు రామారావు, శ్యామ్, శివరాం, వీరరాజు కె. జవహర్, కె. అశ్విన్, జి. కె. జి. త్రపాద్ విశేష కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరికి శ్రీమతి కందుల కమలమ్మ బహుమతులు పంచిపెట్టారు. కార్యదర్శి శ్రీ జి. వి. సీతారాం వందన సమర్పణం చేశారు.

ప్రేమసమాజాశ్రమవిద్యలు, సభ్యులు, సేవాచార్యులు ప్రభాతభేరీ నిర్వహించారు. శ్రీ బి. చిన్నయ్య జాతీయపతాకాన్ని ఎగురవేశారు. కళెక్టరు కార్యాలయంలో దాదాపు 2000మందికి అన్నసంతర్పణ జరిగింది. బహిరంగసభ, ఆటల పోటీలు, విశేష కార్యక్రమాలు ఏర్పాటయ్యాయి. శ్రీయుతులు తాతా జగన్నాథరావు, డి. సన్యాసి, ఉపన్యసించారు. సభకు శ్రీ గ్రంథి రామూర్తి అధ్యక్షత వహించారు. జి. రమణ వందన సమర్పణ చేశారు.

భీమవరంలో ప్రణాళిక ఉత్సవం

భీమవరం, ఆగస్టు 14: కేంద్ర ప్రభుత్వ సమాచార శాఖ అధ్యర్యాన ఈ పట్టణంలోని కళాశాల ఆవరణలో జరిగిన పంచవర్ష ప్రణాళికల చలనచిత్ర ఉత్సవాన్ని నిన్న జిల్లాకలెక్టరు శ్రీ కె. ఎస్. ప్రకాశరావు ప్రారంభించారు.

ఉత్సవాన్ని కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాల ప్రాజెక్టుల అధికారి శ్రీ పి. వి. భయంకరాచార్య నిర్వహించారు. కళాశాల ప్రధానాధ్యాపకుడు శ్రీ ఇ. లక్ష్మీనాథరావు అధ్యక్షత వహించారు. కలెక్టరు తమ ప్రసంగంలో ప్రణాళికల ప్రాముఖ్యాన్ని తెల్పారు. విద్యార్థులు భారతి సేవక సమాజంవంటి సాంఘిక సేవా సమితులలో చేరి, ప్రణాళికల అమలుకు తోడ్పడాలని హితవు చెప్పారు. శ్రీ భయంకరాచార్యులు, కేంద్రసమాచార శాఖ ఇంతవరకు నిర్వహించిన కార్యక్రమాలను వివరించి, ప్రణాళిక ప్రగతిని తెల్పేకొన్ని చలన చిత్రాలను ప్రదర్శించారు. (స్వ. వి.)

భీమవరం కళాశాల విద్యార్థి సంఘం

భీమవరం, ఆగస్టు 14: డబ్ల్యూ. జి. బి. కళాశాల విద్యార్థి సంఘానికి ఈ పేర దామోదర లోయసంస్థ మాజీ అధ్యక్షుడు శ్రీ పి. ఎస్. రావు ప్రారంభోత్సవం జరిపారు.

సభకు కళాశాల ప్రధానాధ్యాపకుడు శ్రీ ఇ. లక్ష్మీనాథరావు అధ్యక్షత వహించారు. విద్యార్థులు తమ మేధాసంపదను నీతియుతమైన జీవితవిధానంతో సమన్వయ పరచుకుని, దేశానికి నాయకత్వం వహించటానికి తయారవ్వవలసి నందుకోవాలని పి.ఎస్. రావు హితవు చెప్పారు. పంచవర్ష ప్రణాళికల ద్వారా దేశం ఎంతో అభివృద్ధిని సాధించిందనీ, విద్యార్థులు తమ విద్యావ్యాసంగానికి అంతరాయం కలిగించుకోకుండా ప్రణాళికల అమలుకు ప్రభుత్వంతో సహకరించాలనీ, ఆయన అన్నారు. విద్యార్థి సంఘం కార్యదర్శి శ్రీ పి. సత్యనారాయణరాజు వందన సమర్పణం చేశారు. (స్వ. వి.)

ఆంధ్రపత్రిక

సచిత్ర వారపత్రిక

బుధవారం 27-8-58 } { 60 పేజీలు: 25 నయాపైసలు

ఈ సంచికలో

కొత్త సీరియల్

జీవనలీల

బెంగాలీ మూలం: మానిక్ బందోపాధ్యాయ

అనువాదం : మద్దిపట్ల సూరి

★ ★

మనిషిలో మనిషి

[సీరియల్ నాటకం] ప్రఖ్యు శ్రీరామమూర్తి

★ ★

విలువలు (కథ)	జ్యేష్ఠ
కల్యాణతార (కథ)	జయంతి శ్రీరామమూర్తి
అనుభూతుల నీడలు (కథ)	వ. గోపీచంద్
శ్రావణపట్టీ (వచితాలోకం కథ)	బి. ఎస్. లక్ష్మి
రక్షికట్టిన యుక్తి (కథ)	కొండముది శ్రీరామమూర్తి
కథ, కమామిషూ	సినిమా
ఆంధ్రా స్పోర్ట్స్‌క్లబ్	తురగా కృష్ణమోహనరావు

బాలల సంఘం—కొందరు సభ్యుల పేర్లు

ఇంకా న్యూఢిల్లీలేఖ, ఆంధ్ర మహాభారతి, చిత్రి ఫలితాలు, సినిమా వగైరా.

ఉచిత నిర్బంధ విద్యావకాశాల విషయంలో రాజ్యాంగ ఆదేశం

అమలు అసాధ్యమవుతున్నట్లు కేంద్ర విద్యా సలహాదారు విశదీకరణ

మైసూరు, ఆగస్టు 19: బాల బాలికల కందరికీ పధ్నాలుగేండ్లు దాటే వరకూ ఉచిత నిర్బంధవిద్య గరపే ఏర్పాట్లు చేయాలని రాజ్యాంగంలో గల ఆజ్ఞాన్ని అమలు జరపటం సాధ్యం కాదనే సంగతి గ్రహింపుకు వస్తోందని కేంద్ర విద్యాకుంటిత్వశాఖ సహాయ సలహాదారు శ్రీ డి. వి. లాల్ అన్నారు.

దేశంలో 6-14 ఏండ్ల మధ్య వయస్సుగల బాలబాలికల సంఖ్య 730 లక్షలనీ, మొదటి పంచవర్ష ప్రణాళిక పూరి అయినవాటికి వీరిలో 3 కోట్ల పై చిలుకుమంది మాత్రమే పాఠశాలల్లో వున్నారనీ అంటే అయిదుగురు బాలబాలికలు వుంటే వారిలో ఇద్దరికే అవకాశాలు కలిగించ గలిగామన్నమాటఅనీ శ్రీ లాల్ అన్నారు.

విద్యావకాశాలకు సంబంధించిన గోష్ఠి ఒకటి ఇక్కడ జరుగుతున్నది. ఈ గోష్ఠిలో పాల్గొనవచ్చిన వివిధ రాష్ట్రాల ప్రతినిధులకు స్వాగతం చెబుతూ శ్రీ లాల్ పై విషయాలు వెల్లడించారు. దక్షిణాది రాష్ట్రాలు నాలుగింటిలో స్థితిగతులను వివరించుతూ వారిట్లా అన్నారు: ఆంధ్రలో 64 లక్షల 80 వేల మంది బాలబాలికలలో 37 లక్షల 60 వేలమందికి ఇంకా అవకాశాలు కలిగించవలసి వుంది. కేరళలో 2870 వేల మందిలో 880 వేలమందికీ, మైసూరులో 41 లక్షల మందిలో 2280 వేల మందికీ, మద్రాసులో 6060 వేల మందిలో 8020 వేలమందికీ ఇంకా విద్యావకాశాలు కలిగించవలసి వుంది.

పాఠశాలలకు భవంతులు కట్టించటానికి అయే ఖర్చును సాధ్యమైనంతవరకూ తగ్గించటం చాలా అవసరం. ఇదివరకు మాదిరిగా భవంతులు కట్టించుతూ వుంటేటట్లయితే, ఉపాధ్యాయుల జీతాలు పెంచటమను, పాఠశాలలకు అవసరమయిన పరికరాలను సమకూర్చటమను, విద్యాప్రమాణాలను అభివృద్ధి చేయటము మొదలైన ముఖ్యమైన వాటికి సాధనసంపత్తి కొరవడుతుంది. భవిష్యత్తుకు పథకాలు చేసుకొనేటంగుకు ఈ గోష్ఠి ఉపకరిస్తుందని ఆశిస్తున్నాను.

ఈ గోష్ఠి 22 వ సమాప్తమవుతుంది. ఆంధ్ర, కేరళ, మైసూరు, పుదుచ్చేరీల ప్రతినిధులు పాల్గొంటున్నారు. ప్రతి రాష్ట్రంనుంచీ ఒక విద్యాపేత్తి, విద్యాశాఖకు చెందిన ఉద్యోగి, ఒక ఇంజనీరు, ఒక వాస్తుశిల్పి వచ్చారు.

కేంద్ర విద్యామంత్రిత్వ శాఖ ఇటువంటి గోష్ఠులను ఇతర శాఖలకు మండలాలలో ఇంతకుముందు జరిపింది.

బొబ్బిలిపాఠశాల సాంస్కృతి కోత్సవాలు

బొబ్బిలి ఆగస్టు 18: సంస్థాన బహుళార్థ సాధకపాఠశాల విద్యార్థుల లలితకళాసమితి అధ్యర్యాన నిన్న జరిగిన సాంస్కృతి కోత్సవాల విద్యాశాఖ ప్రాంతీయ అధికారి ఎన్. సుబ్రహ్మణ్యం ప్రారంభించారు.

సభకు పురపాలక సంఘ కమిషనర్ శ్రీ జి. శేషేంద్ర శర్మ అధ్యక్షత వహించారు. విద్యార్థులలో అజ్ఞాతంగా ఉన్న ప్రతిభను అభివృద్ధి పరచి భవిష్యత్తులో వారి జీవితం ఆనందమయం కావడానికి ఈ సమితి చేస్తున్న కృషిని శ్రీ సుబ్రహ్మణ్యం మెచ్చుకున్నారు. బాల్యంనుండి లలితకళలలో కృషి చేసి దక్కని ప్రజను సంపాదించవలసినదిగా అధ్యక్షుడు విద్యార్థులకు హితవు చెప్పారు. జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ సత్యనారాయణ పట్నాయక్ విద్యార్థుల పురోభివృద్ధికి ప్రధానోపాధ్యాయుడు చూపుతున్న శ్రద్ధను ప్రశంసించారు. విద్యార్థులలో నటన కళలం ఆధ్యాత్మిక చింతి, సహృదయత దేశాభిమానం పరిశోధన యందు ఆసక్తి కార్యదక్షత వాక్చాతుర్యం పెంపొందాలని శ్రీయుతులు వి. సంగమేశ్వరరావు, ప్రతాపరావు బి. శంకరరావు అన్నారు. విద్యార్థులు "స్వీకారం" నాటికను ప్రదర్శించారు. బాలికలు రాధాకృష్ణ నాట్యం ప్రదర్శించారు. నేతాజి వీర బొబ్బిలి బుర్రకథలు ఇంకా విశేష ప్రదర్శనలు జరిగినవి శ్రీ ఎస్. రామమూర్తి వందన సమర్పణం చేశారు.

కృష్ణాజిల్లా హోమియోపాథ సంఘం అభ్యర్థన

విజయవాడ, ఆగస్టు 18: కృష్ణా జిల్లా హోమియో వైద్యసంఘ సమావేశం ఇటీవల డా॥ జి. వి. భట్టు అధ్యక్షతన జరిగింది. శ్రీయుతులు: తాడిశెట్టి కామేశ్వరరావు, గుత్తిన వెంకటేశ్వరరావు. బి. హరినారాయణ, పి. రామకృష్ణారావు, బి. హనుమంతరావు. పోలాప్రగడ జనార్దనరావు, కె. వేమన రెడ్డి మొదలయినవారు వచ్చారు.

వేసవి సంతర్పణాలకు తక్కువకాని అనుభవం ఉన్న హోమియోపతి వైద్యులకంటికీ పరీక్షలతో నిమిత్తము లేకుండా వ మోదు చేసుకోవాలనీ, హోమియోపతి పరీక్షలు ప్రతిసంవత్సరం నిర్వహించాలనీ, హోమియోపతి వైద్యవిధానము ప్రమాద హేతువుకావంటూ, దట్టంలోని శాస్త్రీయ బంధన హోమియోపతి వైద్యులకు వత్తిం పచేయకుండా సవరించాలనీ, సమావేశం ప్రభుత్వాన్ని అర్థించింది.

ఆకాశవాణి

శుక్రవారం, ఆగస్టు 22

హైదరాబాదు

(405.4, 42.02 మీటర్లు)

ఉ॥ 6-50 సుప్రభాత్ 7 తె. వా. 7-15 వి. బి. నీలారాయ్ వీణ 8 ఆం. వా. 8-15 హిం. వా. 8 30 హిందూస్థానీ సంగీత పాఠం 8-45 భజన్.

(405.4, 30.86 మీటర్లు)

మ॥ 12-30 భజన్ 1 స్త్రీ సంసార్ (హిందీ) 1-45 విరామసంగీతం 1-50 తె. వా. 2 శాస్త్రీయసంగీత్ 2-10 ఉ. వా. 2-20 ఉన్నతి పాఠశాలలకు 2-50 విరామసంగీతం 3 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడనుంచి రిలే) 3.30 విరామసంగీతం 3.45 పాఠశాలలకు (ఉర్దూ) 4-15 వాతావరణ సూచన.

(405.4, 60.14 మీటర్లు)

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-5 ప్రాంతీయ వా. 6 15 గ్రామసీమ 7 తె. వా. 7-15 గ్రామసీమ 7-30 ద్వారం వెంకట స్వామినాయుడు బయోలిన్ (మద్రాసు నుంచి రిలే) 9 ఆం. వా. 9-15 ఉ. వా. 9.30 గీతావళి 10 ఆకాశవాణి వాద్యబృందం బయోలిన్ 10-30 వాతావరణ సూచన ప్రసారసమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయం 6-35 ప్రభాతలింగిణి 6-40 భక్తిరంజని 7 తె. వా. 7-15 బెజవాడ విఘ్నేశ్వరరావు చాదరి 7-40 గాంధీ దర్శ 8 ఆం. వా. 8-15 హిం. వా.

మ॥ 1 సుగమసంగీత్ 1-30 శాస్త్రీయ సంగీత్ 1-40 హిం. వా. 1-50 తె. వా. 2 వేణువు 2-20 ఉన్నతి పాఠశాలలకు (హైదరాబాదునుంచి రిలే) 2.50 వేణువు 3 మాధ్యమిక పాఠశాలలకు 3-30 వాతావరణ సూచన.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామసీమల కార్యక్రమం 7 తె. వా. 7-15 గ్రామసీమల కార్యక్రమం 7-30 ద్వారం వెంకటస్వామినాయుడు బయోలిన్ (మద్రాసు నుంచిరిలే) 9 ఆం. వా. 9-15 తాజ్ శిల్పి: నాటిక 9-30 గీతావళి (హైదరాబాదునుంచి రిలే) 9-50 వి. విఘ్నేశ్వరరావు చాదరి 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస (ఎ)

(319.1 మీటర్లు)

ఉ॥ 6.50 స్వాగతం 6-55 కార్యక్రమ వివరణ (తమిళం) 7 తుడిప్పాడల్ గళ్, 7-10 వాతావరణ సూచన 7-15 తె. వా. 7-30 పి. కె. ముత్తు వీణా స్వామిపిళ్ళై నాద స్వరం.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలలకు (తమిళం) 1 కూదర్ నిగిప్పి 1-30 గీత సుంజరి 1-40 హిం. వా. 1-50 గీత మాలిక 2 తె. వా. 2-10 ఉన్నతపాఠశాలలకు (తమిళం) 2-40 వాతావరణ సూచన.

సా॥ 5-30 జానపద సంగీతపాఠం (తమిళం) 5-45 గాంధీ దర్శ (తమిళ ప్రసంగం), 6 భజన్ 6-05 ప్రాంతీయ వార్తలు (తమిళం) 6-15 జి. దక్షిణామూర్తి 6-40 దండా సంపత్ 7-30 ద్వారం వెంకటస్వామినాయుడు బయోలిన్ 9 ఆకాశవాణి వాద్యగోష్ఠి 9 15 ఆకాశవాణి రికార్డులు 9.30 సుగమ సంగీత్ 9.50 పాశ్చాత్య సంగీతం 10.30 ప్రసార సమాప్తి.

మద్రాస (బి)

(211.8, 41.32 మీటర్లు)

ఉ॥ 6.50 ఎవలె 7 తె. వా. 7-15 వాద్యసంగీతం 7-30 ఎవలె 8 ఆం. వా.

(211.8, 31.28 మీటర్లు)

మ॥ 12 కార్మికుల కార్యక్రమం (తమిళం), 12-30 ప్రసార సమాప్తి. 1 గీతమాలిక 1-30 ఆం. వా. 1-40 గీతమంజరి 1-50 తె. వా. 2 ఆకాశవాణి 3 కార్డులు, 2.20 ఉన్నత పాఠశాలలకు 2-50 వేణువు (విజయవాడ నుంచి రిలే) 3 మాధ్యమిక పాఠశాలలకు.

(211.8, 60.98 మీటర్లు)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 5-50 స్థానిక ప్రకటనలు 6 ఆం. వా. 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7 తె. వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ఎవలె 9 ఆం. వా. 9-15 ఆంగ్లప్రసంగం 9-30 తమిళప్రసంగం 9-40 గానవహరి 10-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

శ్రీ వెంకటరమణ భక్త సభ వార్షికోత్సవం

మదరాసు, ఆగస్టు 20: శ్రీ వెంకటరమణ భక్త సభ ద్వితీయ వార్షికోత్సవం గత బుధవారం జరిగింది. న్యా॥ పంచాపకేశి అయ్యర్ అధ్యక్షత తీసుకొని చారు. శ్రీ వి. ఆనంతాచారి స్వాగతం చెప్పిన తర్వాత సభ కార్యదర్శి శ్రీ టి. రామచంద్రరావు గత సంవత్సర కార్యకలాపాలను వివరించారు. స్థానిక ప్రజలలో ఆధ్యాత్మిక కార్యక్రమాల పట్ల ఆసక్తిని పెంపొందిస్తున్నందుకు న్యాయమూర్తి సభ కృషిని, సభకు గృహదానం చేసిన శ్రీ పి. యం. స్వామిని అభినందించారు.

సంగీత కచ్చేరీ చేసిన శ్రీమతి ఎస్. యం. టి. సుశీలా అచ్యుతరామన్‌కు సభాధ్యక్షుడు శాండిల్య చిత్రంలో చిత్రీకరించిన చిత్రమును బహూకరించారు. శ్రీ వి. వి. నారాయణన్ వందన సమర్పణ చేశారు.

గోదావరినదికి వరదలు

భద్రాచలం, ఆగస్టు 17: గోదావరి పడికి వి. రీతింగా వరదలు వస్తున్నాయి. సాయంత్రం 6 గంటలకు ఆకస్మికముగా 8 3 అడుగుల నీరు ఉన్నది. ఈ ప్రాంతంలో వర్షం అధికంగా ఉంది. (స్వ. వి.)

క్రీడారంగం:

సామర్లకోట క్లబ్ విజయం

మద్రాసు జిల్ బాడ్మింటన్ ఫైవ్ ఫైనల్

మద్రాసు, ఆగస్టు 20: మద్రాసు రామ్ బాల్ బాడ్మింటన్ 'బి' డివిజన్ ఫైవ్ ఫైనల్ లో సామర్లకోట జమీందారిణి క్లబ్ జట్టు గెలుపొందారు. గత వాయంకాలం చెన్నపురి ఆంధ్ర మహాసభ కోర్టుల్లో జరిగిన ఫైనల్ లో సామర్లకోట జట్టు కుంభకోణం రాజాస్ క్లబ్‌ను ఓడించారు.

సామర్లకోట జట్టు అన్నివిధాలా ఎదిరిపక్షంకన్న మిన్నగా ఆడారు. వారు గెలుపొందడం తగి ఉన్నది. మొదటి గేములో సామర్లకోట జట్టు గేమ్‌బాల్ వరకు వచ్చినతరువాతి కుంభకోణం జట్టు వరుసగా అయిదు పాయింట్లు సంపాదించి విజయం సాధించారు. కాని తరువాతి రెండు గేమ్సు కూడా సామర్లకోట జట్టు అవలీలగా గెలుపొందారు.

ఆయా పోటీల ఫలితాలు ఈ దిగువ సూచించిన విధంగా ఉన్నవి: సెమి ఫైనల్స్: కుంభకోణం రాజాస్ క్లబ్ జట్టు 19-17, 21-29, 29-25 స్కోరుతో రమణన్స్ ఫైవ్స్‌ను; సామర్లకోట జమీందారిణి క్లబ్ జట్టు 29-10, 29-16 స్కోరుతో చెంగల్పట్టు న్యూనిసిపల్ ఉద్యోగుల సంఘాన్ని ఓడించారు.

ఫైనల్: సామర్లకోట జమీందారిణి క్లబ్ జట్టు (ఎమ్. వి. కృష్ణారావు, జె. ఆర్. మోహనరావు, బి. సుబ్బారావు, వై. నటరాజ్, సి. రామకృష్ణారావు) 28-29, 29-5, 29-15 స్కోరుతో కుంభకోణం రాజాస్ క్లబ్ జట్టు (ఎస్. శక్తిరామహమ్మద్, ఎమ్. ఎ. హబీబ్, ఆర్. శ్రీనివాసన్, టి. కె. రాజగోపాలన్, ఎమ్. ఎ. తాజుద్దీన్) ను ఓడించారు.

'బి' డివిజన్ ఫైనల్స్ పోటీలు ఈ వేళ ప్రారంభం అవుతవి.

డేవిస్‌కప్ టెన్నిస్: అమెరికా గెలుపు

రె (న్యూయార్క్), ఆగస్టు 18: డేవిస్‌కప్‌లాన్ టెన్నిస్‌టూర్నమెంటు అమెరికా మండలం ఫైనల్‌లో ఈరోజున అమెరికా 5.0 గేమ్సుతో ఆస్ట్రేలియాను ఓడించినది.

ఈ వేళ జరిగిన సింగిల్స్ పోటీలలో హామిల్టన్ రిచర్డసన్ 6-4, 6-2, 7-5 స్కోరుతో ఎడ్వర్డో సోరియానోను; బారీమాక్ 6-2, 6-2, 6-2 స్కోరుతో ఎనిక్ మోరియాను ఓడించారు. డబుల్స్‌లో మాక్, గెయమ్మల్వా 6-8, 6-2, 6-2 స్కోరుతో మోరియా, సోరియానోలను ఓడించారు. మొదటి రెండు సింగిల్స్‌లోను కూడా అమెరికన్ ఆటగాళ్ళు గెలుపొందారు.

నాటింగ్‌హామ్ షైర్‌తో న్యూజీలాండ్‌పోటీ డ్రా

నాటింగ్ హామ్, ఆగస్టు 19: న్యూజీలాండ్ జట్టుకు, నాటింగ్ హామ్ షైర్ జట్టుకు ఇక్కడ జరిగిన మూడు రోజుల క్రికెట్ పోటీ ఈ వేళ డ్రా అయినది.

స్కోరు వివరాలు: నాటింగ్ హామ్ షైర్ —264, 175. న్యూజీలాండ్ —259, రెండు వికెట్లకు 120 పరుగులు.

సంగ్రహ వార్తలు

అరవ యూరోపియన్ ఎథ్లెటిక్ ఛాంపియన్‌షిప్స్‌కు ఆగస్టు 19 వ తేదీని స్టాక్ హోమ్‌లో కెర్టిల్ రాకుమారుడు ప్రారంభోత్సవం జరిపారు.

* * *

అంతర రాష్ట్ర కాంట్రాక్ట్ బ్రిడ్జి టూర్నమెంటులో ఆగస్టు 18 వ తేదీని మదరాసు జట్టు 17 పాయింట్ల తేడాతో ఆంధ్రజట్టును ఓడించారు. ఈ టూర్నమెంటు 15 న ప్రారంభమైనది. మొత్తం 160 ఆటలుజరిగినవి. గెలుపొందినజట్టు—పి. ఎస్. రెడ్డి (కాప్టన్); బి. హనుమంతరావు, ఎ. ఎస్. గిరి, కె. సి. రామరత్నం, జి. ఎస్. రెడ్డి, డాక్టర్ ఎస్. టి. ఆచారి.

* * *

న్యూఢిల్లీలో జరిగిన లాన్‌టెన్నిస్ టూర్నమెంటు సింగిల్స్ ఫైనల్‌లో ఆగస్టు 18 వ తేదిని మాక్ ఆండర్సన్ (ఆస్ట్రేలియా) 6-4, 7-5, 7-5 స్కోరుతో వింబుల్‌డన్ ఛాంపియన్ ఏష్ కూపర్ (ఆస్ట్రేలియా)ను ఓడించాడు.

చెంగుడూరులో జరుగుతున్న భారతి విమాన బలపుట్ బాల్ ఛాంపియన్‌షిప్స్‌లో ఆగస్టు 19వ మెయింటెనెన్స్

చదువు సరిగా చెప్పలేదని విద్యార్థుల సమ్మె

ఉప్పరపల్లెలో: ఉపాధ్యాయులకు 6 నెలల జీతాలు లేవు!

(ఆంధ్రపత్రిక విలేఖరి)

కడప, ఆగస్టు 18: ఉపాధ్యాయులు తమకు చదువు సరిగా చెప్పడంలేదంటూ యస్. పి. బి. వి. డి. సభ ఉన్నతపాఠశాల విద్యార్థులు 8 వ తేదీనుంచి సమ్మె సాగిస్తున్నారు. ఉపాధ్యాయులకు ఆరునెలలనుంచి జీతాలు ముట్టనే లేదట! పాలకవర్గానికి విద్యార్థులు ఈ విషయాలన్నీ చెప్పకున్నా ఎట్టిచర్యా ఇంతవరకు తీసుకోనేలేదు.

కాశీ హిందూ విశ్వవిద్యాలయం

పరిస్థితి ఆందోళనకరం

న్యూఢిల్లీ, ఆగస్టు 18: కాశీహిందూ విశ్వవిద్యాలయం పరిస్థితి ఆందోళన కలిగిస్తోందని, విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు తన ఇంట్లో ఇంచుమించు ఖయిదీగా ఉన్నాడని కేంద్ర విద్యామంత్రి శ్రీ కె. ఎల్. శ్రీమాలి ఇవాళ రాజ్యసభలో చెప్పారు.

ఈ సభలోనూ, విశ్వవిద్యాలయ పాలకమండలిలోనూ సభ్యులుగా ఉన్నకొందరు విశ్వవిద్యాలయ పరిస్థితిని గురించి చాలా ఆందోళన కరమైన విషయాలు తెలిపారని డా॥ శ్రీ మాలి అన్నారు.

ఆర్డినెన్సు ద్వారానే ప్రభుత్వం ప్రతిపాదించిన బిల్లును సాధ్యమైనంత త్వరగా ఆమోదించడం అవసరమని ఆయన అన్నారు.

ప్రస్తుతం ఈ బిల్లు లోక్‌సభ పరిశీలక సంఘం ఎదుటఉంది.

కాశీ హిందూ విశ్వవిద్యాలయం బిల్లును లోక్‌సభ పరిశీలక సంఘానికి మాత్రమే నివేదించడం, రాజ్యసభ హక్కును అగౌరవపరచినట్లనీ, ఈ విషయాన్ని చర్చించవలసిందిగా తను కోరానని, కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ భూపేష్‌గుప్తా చెప్పారు. "ఆర్డినెన్సు ద్వారానే తెచ్చిన బిలును, రాజ్యసభలో ప్రతిపాదించకమునుపే, బిలును ప్రభుత్వం పరిశీలక సంఘానికి నివేదించవచ్చని అన్నదే ప్రధాన ప్రశ్న. ఇలా చేయడం రాజ్యసభ హక్కులను భంగపరచడం కాకపోవచ్చు; అయినా ప్రభుత్వం ఇట్లా చేయడం చాలా అసాధారణమైనపద్ధతి అని నా అభిప్రాయం. ఇప్పుడేనా మించిపోయింది లేదు. ప్రభుత్వం, బిలును పరిశీలక సంఘానికి నివేదించాలని ఒక ప్రతిపాదన తేవచ్చు. ఆ ప్రతిపాదనను చర్చించిన తరువాతి రాజ్యసభనుంచి కూడా కొందరిని పరిశీలక సంఘంలో నియమించవచ్చు" అని శ్రీ భూపేష్ గుప్త చెప్పారు.

విద్యామంత్రి డా॥ శ్రీమాలి జవాబు ఇస్తూ, ఏ పరిస్థితులలో ఆర్డినెన్సు జారీ చేయవలసి వచ్చిందో వివరించారు. ఆర్డినెన్సుకు బదులుగా తెచ్చిన బిలును సాధ్యమైనంత త్వరగా ఆమోదించడం అవసరం మనడంచేతనే, క్రితం వారం ఈ బిల్లును పరిశీలక సంఘానికి నివేదించడం జరిగిందని ఆయన చెప్పారు. అంతేగాని రాజ్యసభను త్రోసిరాజనాలనేడ్డేశ్యం ప్రభుత్వానికి లేదన్నారు.

డా॥ శ్రీమాలి మాట్లాడుతుండగా కాంగ్రెస సభ్యులు ప్రతిపక్ష సభ్యులు పదే పదే అధ్యంతరాలు లేవదీశారు. "ఈసారి అంతా అనవసరం రాజ్యసభ సభ్యులను ఎందుకు త్రోసి రాజన్నారో మాటాడగా, క్లుప్తంగా చెప్పండి. నుద్రిప్రకటన మాకక్కర్లేదు" అని దావూద్ అలీమీర్జా (కాం) గట్టిగా అరచాడు.

సభాధ్యక్షుడు డా॥ రాధాకృష్ణన్ పరిశీలక సంఘంలో తమ వారెవరిని నియమించ నందుకు రాజ్యసభ అసంతృప్తి చెందడంలో కొంత సబబు లేకపోలేదు. అయితే ఇది రాజ్యసభ హక్కులకు సంబంధించిన విషయం కాదు పరిశీలక సంఘం నివేదిక అందగానే, బిలు రాజ్యసభలో చర్చకు వస్తుంది. బిల్లును చర్చించడానికి సభ్యులకు కావలసినంత అవకాశం ఉంటుంది. చాలా గుర్తులాగా బిల్లురాగానే మీరు ఆమోదమువేయ నక్కర్లేదు. తగిన సవరణలు సూచించవచ్చు. ఆ సవరణలు లోక్‌సభ ఆమోదానికి పడతాయి" అని అన్నారు.

డా॥ ఆర్. డి దూబే ఇదే సంప్రదాయం కాబోదని (ఈ విధి సభిల సంయుక్త పరిశీలక సంఘాన్ని నియమించకపోవడం) ఇటువంటిది ఇకముందు జరగదని ఆశిస్తున్నాను.

డా॥ రాధాకృష్ణన్: ఇకముందు జరుగదు. ఈ సభ సమావేశమవడంలో ఆలస్య మవడంచేతనే ఇప్పుడిలాంటిది జరిగింది.

"ఈబిల్లు విషయంలో అనుసరించిన పద్ధతి ఈసభలో పలువురు మిత్రులకు అసంతృప్తి కలిగించినందుకు విచారిస్తున్నాను. ఈసభను నిర్లక్ష్యం చేయాలన్న ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదు. ఇప్పుడేనా పలే సభ్యులు తమ అభిప్రాయాలను ఇమాగోష్టిగా తెలపవచ్చు. వాటిని పరిశీలక సంఘం ఆలోచించగలదు" అని పార్లమెంటరీ మంత్రి పండిట్ పంత్ అన్నారు.

కూచిపూడి నాట్యకళా అభివృద్ధికి కృషి

ఆంధ్ర సంసత్ చే ఉపసంఘం ఏర్పాటు

గుంటూరు, ఆగస్టు 17: సాయంకాలం శ్రీ త్యాగరాజ మందిరంలో ఆంధ్ర సంసత్ సమావేశం జరిగింది. రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ భారతదేశంలో నలుగురు ప్రముఖులు సంస్కృతి విద్వాంసులలో నొకరుగ ఆంధ్రప్రదేశ్ ఆస్థాన కవి శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిని గుర్తించి గౌరవించినందులకు యావదాంధ్ర ప్రదేశ్‌ను గౌరవించినట్లుగా భావిస్తూ అందుకు రాష్ట్రపతికి కృతజ్ఞత తెలుపుతూ అటి గౌరవం పొందిన శ్రీ కృష్ణమూర్తి శాస్త్రి గారిని అభినందిస్తూ తీర్మానించారు. పట్టణంలో సాంస్కృతిక పరిశోధనకేంద్రం స్థాపించేందుకు గల అవకాశాలను అన్వేషించవలసిందిగ కార్యదర్శిని కోరుతూ మరో తీర్మానం చేశారు. కూచిపూడి నాట్యకళాభివృద్ధికి సంబంధించిన విషయము యావత్తూ సేకరించి ప్రణాళిక తయారుచేసి ప్రచారం చేసేందుకు శ్రీ విస్సా అప్పారావు, నాట్యాచార్య గుంటూరు లక్ష్మీనరసింహశాస్త్రి, జంధ్యాల సీతారామశాస్త్రి గారితో కూడిన ఉపసంఘం నియమించారు.

ఆంధ్ర సంసత్ కార్యక్రమాలు మరింత శ్రద్ధగా, ఉత్సాహంతో చేసేందుకుగాను ప్రఖ్యాతి వహించిన విద్వాంసులను సంగీతశాస్త్ర విషయమై బహు గ్రంథములు రచించిన శ్రీమాన్ టి. ఎన్. సి. వి. నారాయణాచార్యులు, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాదమి సభ్యులను ఖ్యాతి సంస్కృతి విద్వాంసులను అగు శ్రీ జమ్ములమడక మాధవరామశర్మ, నాట్యాచార్య గుంటూరు లక్ష్మీనరసింహశాస్త్రి, వై. ఎం. శర్మ, లక్కరాజు సూర్యనారాయణశర్మ, కోనయ్య, సి. వి. సుబ్బయ్య, గారిలతో కూడిన కార్యాచరణ సంఘం నియమినూ తీర్మానించారు.

ఈ సమావేశానికి శ్రీ ఏకా అంజనేయులు అధ్యక్షత వహించారు. కార్య నిర్వాహక వర్గంలో ఏర్పడిన ఖాళీలను భర్తీచేసూ ఆ స్థానాలకు ఈ క్రిందివారిని ఎన్నుకున్నారు:

శ్రీ కర్నూర్పు రామకృష్ణమూర్తి-అధ్యక్షులు, శ్రీయుతులు జి.ఎన్.హరి, సంకో వెంకట రంగారావు, శీరం శేషప్రసాద్-ఉపాధ్యక్షులు, శ్రీ బొడ్డపల్లి పార్థసారథి-సంయుక్త కార్యదర్శి

గ్రామోద్యోగుల సంఘంచే ఫిర్యాదు పరిశీలన

రాజమండ్రి, ఆగస్టు 18: జిల్లా గ్రామోద్యోగుల సంఘ కార్యవర్గం శ్రీ యం. సూర్యారావు అధ్యక్షతన ఇటీవల సమావేశమై ఇవ శేశ్వరం గ్రామమునకు శ్రీ నున్న నరసింహారావు పోలీసు ఉద్యోగులపైచేసిన ఫిర్యాదు గురించి దర్యాప్తు జరిపేందుకు ఏకసభ్యుడి ఒక సంఘం నియమించారు. సభ్యులు: శ్రీయుతులు కె. కొండ్రాజు, దేశిరాజు నరసింహమూర్తి, సారంగ వరహాలరావు, ఎ. యల్. నారాయణరావు; వి. వి. సత్యనారాయణరాజు.

ఈ సంఘసభ్యులు నిన్న రామచంద్రపురం, ఇవశేశ్వరంలలో వివరాలుకొన్ని సేకరించినట్లు తెలిసింది.

విశాఖ రచయితల సంఘం సాహిత్య గోష్ఠి

విశాఖపట్నం, ఆగస్టు 16: పత్తిన సుందరంలో నిన్న ఉదయం విశాఖ రచయితల సంఘం సమావేశమైంది. సాహిత్యగోష్ఠిలో ఆంధ్ర విశ్వవిద్యాలయ చారిత్రకోపన్యాసకులు శ్రీ ఓరుగంటి రామచంద్రయ్య స్వీయ కవితా గానం చేశారు. సంఘ అధ్యక్షులు శ్రీ బలివాడ కాంతారావు 'పాంచజన్య చావలేదు' అనే కథ శ్రీ సుబ్బం వీరాంజుకవి 'రాయభారం' 'యతిప్రవాసము'లలోని పద్యాలు వినిపించారు. శ్రీ కీర్తిప్రియ 'డబుల్ జీతం' అనే కథ చదివారు. శ్రీ మనూనా 'మనోన్మథన' మున్నగు గేయాలు గానం చేశారు. శ్రీ మారుతీరావు 'నీలిమ' అనే స్కెచ్ చదివారు, శ్రీ యం. సత్యనారాయణ తాము రచించిన సంస్కృతి స్తోత్రాలు, కొన్ని గేయాలు వినిపించారు. గోష్ఠిని శ్రీ మనూనా నిర్వహించారు.

ఈరోడ్ విద్యాలయం (త్యాగరాయనగరం, మద్రాసు)లో

శ్రీ నాగిరెడ్డి (విజయా స్టూడియోస్ అధిపతి) హాలుకు ఆగస్టు 15 నాడు శ్రీ కామరాజనాడార్ ప్రవేశోత్సవం జరిపారు. శ్రీయుతులు బి. శ్రీహరిరావు సాయిడు, వసంతలక్ష్మి (ప్రధానోపాధ్యాయిని), చక్రపాణి, కామరాజ, నాగిరెడ్డి, మేయరు తారాచెరియన్, అంజలీదేవి (శాస్త్రులోనవాలయానికి వీరు విరాళం ఇచ్చారు.)

ఆగస్టు 14 వ హైదరాబాదులో జరిగిన ఆంధ్రప్రదేశ్ యువజనోత్సవంలో ఏర్పాటయిన కవి సమ్మేళనంలో— శ్రీ విశ్వనాథ సత్యనారాయణ అధ్యక్షుడు. వారిపక్కన శ్రీ కొలోజీ నారాయణరావు, శ్రీ నారాయణరెడ్డి (ప్రభృతులు.

రస్యాకు పొగాకు ఎగుమతి

వర్తకుల ఇబ్బందులు: ప్రభుత్వానికి రాయబారం

గుంటూరు, ఆగస్టు 19: రస్యాకు ఎగుమతి చేయవలసివున్న పొగాకును తనఖీ చేసే నిమిత్తం రష్యన్ వాణిజ్య ప్రతినిధి ఒకరు వచ్చారు. ఆగమాగుల్ వివరణలు మాత్రమేగాక ఇతర అర్హతలు కూడా చూడవలసి వున్నదని ఆ ప్రతినిధి తెలియజేశారు. అందువల్ల వర్తకులకు ఇబ్బంది కలుగుతోంది. రస్యాతో జరిగిన వప్పందంలో ఇటువంటి తనిఖీ షరతులేమీ లేవని వర్తకులవాదన. వమూనాలు పరిశీలించాలని రష్యన్ ప్రతినిధి వాదన. పొగాకు అప్పుడే గ్రేడ్ చేసి బేళ్లకు పట్టేసి అయిపోయింది. ఎగుమతికి సిద్ధంగా వుంది. ఇప్పుడు మళ్లీ తీసి అంతా తనఖీ అయిచాలంటే కష్టమని వర్తకుల అభిప్రాయం. ఈ విషయమై భారతప్రభుత్వాన్ని కలుసుకోవాలని ఉద్దేశిస్తున్నారు.

పైనా, గప్యాలు, కలిసి లక్షబేళ్లకు పైమిగిన్నాయి. ఇందులో రెండు వంతులు చైనాకు, ఒకవంతు రస్యాకు ఎగుమతి కావాలి. చైనాకు అప్పుడే రెండు దఫాలుగా పంపాగు. మూడవది కాకినాడలో సిద్ధంగా వున్నది.

(స్వ. వి.)

జల్లారి సహకార బ్యాంకు నూతన భవనం

బళ్లారి, ఆగస్టు 18: సహకార పట్టణ బ్యాంకు నూతన భవనానికి జిల్లా సెంట్రల్ స్టోర్సు అధ్యక్షుడు శ్రీ హెచ్. లింగారెడ్డి నిన్న శంకుస్థాపం చేశారు. బ్యాంకు కృషిని శ్రీ లింగారెడ్డి ప్రశంసించారు. సహకార సంస్థలిములను ఇక్కడ నెలకొల్పేందుకు తరుచర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఉప్పు కర్మాగారాల కార్మికులు, తదితర పరిశ్రమలు నెలకొల్పడానికి జరుగుతున్న ప్రయత్నాలు వివరించారు. శ్రీ జి. సీతారామరెడ్డి నివేదిక చదివారు. శ్రీ యస్. సిద్దలింగప్ప వందనమర్పించారు.

హరిజనవాడలో అగ్నిప్రమాదం

శాసనసభలో ఈనెల 23 న చర్చ

హైదరాబాదు, ఆగస్టు 19: హరిజనుల నివాస గృహాలను సవర్ణ హిందువులు తగులపెట్టిన సంఘటనను చర్చించేందుకు శాసనసభ మిగతా కార్యక్రమాన్ని వాయిదా వేయవలసినదిగా కోరుతూ శ్రీ ఎస్. కె. లింగం ప్రతిపాదించదలచిన తీర్మానంపై ఈనెల 23 వ శాసనసభలో చర్చ జరగాలని సభాపతి శ్రీ కాళేశ్వరరావు నిర్ణయించారు. ఇది చాలా ఆందోళన కలిగించే వ్యవహారమంటూ దానిపట్ల ముఖ్యమంత్రిని సభాపతి అడిగారు. రేపూ, ఎల్లుండీ, తాను రాజధానిలో ఉండనని, 23 వ తేదీ వప్పుడనీ ముఖ్యమంత్రి చెప్పారు. ఇంతలో తగులపడిపోయిన వారికి ప్రభుత్వం సహాయం చేయిస్తోందనీ, శాంతిభద్రతల సమీక్షణ ఏర్పాట్లు జరిగినవనీ, విరామతీర్మానంగా చర్చించి దగిన అంశం ఇందులో ఏమీ లేదనీ కూడా ముఖ్యమంత్రి అన్నారు. ఇది చాలా ముఖ్యమైన సంగతినీ, ఈ నెల 23 వ దీనిపై చర్చ జరగాలనీ తాను నిశ్చయిస్తున్నాననీ సభాపతి చెప్పారు.

ఊరవకొండతాలూకా కాంగ్రెసు కార్యవర్గం

ఊరవకొండ, ఆగస్టు 12: తాలూకా కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం ఇటీవల శ్రీ సందానారాయణప్ప అధ్యక్షతన జరిగింది. నూతన కార్యవర్గానికి దిగువ సభ్యులు ఎన్నికయ్యారు: శ్రీయుతులు బంగారు రామిరెడ్డి (అధ్యక్షుడు), సోలపల్లి వెంకటరమణప్ప (ఉపాధ్యక్షుడు), ఎం. ఎస్. వరశింహులు (కార్యదర్శి), ఎస్. ఆంజనేయులు, చింతమాతి పాపన్న (సంయుక్త కార్యదర్శులు), ఆర్. ఎం. నంజుండప్ప, (కోశాధికారి). ఎస్. పాపన్న, పోసిన వెంకటరెడ్డి, పెనకలపాటి పక్కిరప్ప, పి. సి. సుబ్బప్ప (కార్యవర్గసభ్యులు).

గుంటూరుజిల్లా మోటారు కార్మికుల సంఘం

గుంటూరు, ఆగస్టు 10: జిల్లా మోటారు కార్మికుల సంఘ ద్వితీయ మహాసభ 6 వ తేదీన శ్రీ మంతెన వెంకటరాజు అధ్యక్షతన జరిగింది. కార్మిక మంత్రి శ్రీ సంజీవయ్య ప్రారంభోపన్యాసం చేశారు. అధ్యక్షులుగా శ్రీ మంతెన వెంకటరాజు, గౌరవ అధ్యక్షులుగా శ్రీ గాదె వీరాంజనేయశర్మ, ఉపాధ్యక్షులుగా శ్రీ అప్పారావు, శేషగిరిరావు కార్యదర్శిగా శ్రీ షేక్ హుస్సేన్, సంయుక్త కార్యదర్శిగా శ్రీ దశిరథ రామిరెడ్డి, కోశాధికారిగా శ్రీ యం. శ్రీరాములు గారలను ఎన్నుకున్నారు. యువ కళాకారుల మండలి వైజ్ఞానిక ప్రదర్శనలు చేసింది.

రాజోలు ప్రాథమికపాఠశాల నూతన భవనాలు

రాజోలు, ఆగస్టు 11: ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నూతన భవనాలకు శ్రీ నున్న నారాయణరావు, శ్రీ సుతాపల్లి సూర్యనారాయణమూర్తి, నిన్న ప్రారంభోత్సవం చేశారు. శ్రీ చల్లా సూర్యనారాయణ పాఠక ప్రతిష్ఠ చేశారు. సభలో శ్రీ యార్లగడ్డ సత్యనారాయణమూర్తి 1926 నుంచి ఈ పాఠశాల ఎలా అభివృద్ధిచెందినదీ వివరిస్తూ భవనాల నిర్మాణానికి ఆర్థికంగా సహాయపడిన శ్రీ వలూరి విశ్వనాథం, చేయూతనిచ్చిన శ్రీ విస్సా వెంకట్రావులను అభినందించారు. శ్రీయుతులు మైలవరపు వెంకటసుబ్రహ్మణ్యశాస్త్రి, పేరి సత్యనారాయణ, ఉపన్యసించారు.

బాగ్దాద్‌లో స్వాతంత్ర్య దినోత్సవం

న్యూఢిల్లీ, ఆగస్టు 18: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భాన బాగ్దాద్‌లోని భారతప్రతినిధి భారతదేశానికి ఇరాక్ ప్రతినిధిగా నియమితులైన శ్రీ హుస్సేన్ జమాల్ గౌరవార్థం ఇచ్చిన విందునకు ఇరాక్ ప్రధానమంత్రి బ్రిగేడియర్ అబుల్ కరీం కాశిం, తదితర మంత్రులు హాజరైనట్లు ఇక్కడికి చేరిన వార్త ద్వారా తెలుసోంది. బాగ్దాద్‌లోని భారత రాయబారి కార్యాలయం వద్ద స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా జరిగింది.

రాష్ట్రంలో కలరా మశూచి వ్యాధులు

శాసనసభలో ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాదు, ఆగస్టు 19: నాగార్జున సాగరం ప్రాజెక్టు ప్రాంతంలో ఈనేడు ఏప్రిల్ 8 వ తేదీదాకా 484 మందికి కలరా వ్యాధి వచ్చింది; 76 మందికి మశూచివ్యాధి వచ్చిందని ఇవాళ్ళ శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ మందడపాటి నాగిరెడ్డి ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి చెప్పారు. కలరా వ్యాధివల్ల 108 గురూ, మశూచివల్ల ఎనిమిదిమందీ మరణించారు. ప్రాజెక్టు ప్రాంతంలోని ఆరోగ్యశాఖ సిబ్బంది, గుంటూరు, నల్లగొండ జిల్లాల నుంచి ప్రత్యేకంగా రప్పించిన ఆరోగ్యశాఖా ఉద్యోగులూ వ్యాధులనివారణకు అవసరమైన కట్టుబిట్టాలు చేశారనికూడా ముఖ్యమంత్రి వివరించారు.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి:—ఒక్కమాదిరి ప్రాంతంలోనే కొలవదగ్గర వందలకొద్దీ కలరా వచ్చినవారు ఉండగా వందమంది చనిపోయారని ముఖ్యమంత్రి చెబుతున్నారే?

ముఖ్యమంత్రి:—మనం విన్నదంతా వాస్తవంగా తెలిసే ఎలా? మనఊళ్లల్లో పది పదహేనుమందికి కలరా వస్తే చాలా మందికి జబ్బు వచ్చిందని అంటాము. అదేవిధంగా ఊహిస్తే ప్రయోజనం లేదు.

శ్రీ నాగిరెడ్డి:—ఆరోగ్యశాఖాధికారి నాకు ఇచ్చిన అంకె ఇంతకంటె ఎక్కువగా ఉన్నది. తరువాతి మాచి చెబుతాను. కలరావ్యాధి వ్యాప్తికి పనివారి నివాసానికి ఇచ్చిన ఆహ్యాకరమైన గుడిసెలే కారణమని గుర్తించి, వారికి తగువసతీ, నీటి సరఫరా సౌకర్యాలు ఏర్పాటు చేయిస్తారా?

ముఖ్యమంత్రి: కొళాయిలను ఏర్పాటుచేసిన చోట కూడా నదినీళ్లే పనివారు తాగుతున్నారు. దానిని ఆపలేకుండా ఉన్నాము. సాధ్యమైనన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలనే ప్రభుత్వం యత్నిస్తోంది.

రాష్ట్రమంతటా 8545 మందికి మశూచి

శ్రీ కె. రామచంద్రారెడ్డి ప్రశ్నకు సమాధానంగా రాష్ట్రమంతటి లోనూ 1957 డిసెంబరునుంచి 1958 మార్చిదాకా మొత్తం 8,545 మందికి మశూచి వ్యాధి వచ్చిందనీ, వారిలో 1.90శాతంమంది మరణించారనీ ముఖ్యమంత్రి చెప్పారు. వ్యాధి నివారణకు అవసరమైన కట్టుదిట్టాలన్నీ జరుగుతున్నవన్నారు.

కలరా, మశూచి వ్యాధుల వ్యాప్తిని నిరోధించడానికని రాష్ట్రంలో వేలాది మందికి టీకాదిమందులు ఇచ్చారని శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి చెప్పారు. తెలంగాణా ప్రాంతంలో గల ఆరోగ్యశాఖ సిబ్బంది వివరాలను ముఖ్యమంత్రి చెప్పారు.

అధ్యంతరపెడితే, నూదిమందు తీసుకొన వలసినదిగా బలవంతపెట్టే అధికారం ఉద్యోగులకు లేదని శ్రీ పుర్రుంశాక శ్రీయుతులు ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానం చెప్పారు. వ్యాధి నిర్మూలనకు అవసరమైన కట్టుదిట్టాలన్నీ జరిగినవని కూడా ముఖ్యమంత్రి వివరించారు.

రాష్ట్రంలో కలరా

హైదరాబాదు, ఆగస్టు 19: నల్లగొండ జిల్లా మిర్యాలగుడా, నల్లగొండ, సూర్యాపేట హుజూర్ నగరం తాలూకాలలో జూలై నెలలో కలరావ్యాధి వ్యాపించింది. నల్లగొండ తాలూకాలోని 18 గ్రామాలలోనూ, హుజూర్ నగరం తాలూకాలో 12 గ్రామాలోనూ ఈ వ్యాధి ఎక్కువగా వ్యాపించింది. జూలై 18 నుంచి మొత్తం 428 మందికి ఈ వ్యాధి తగ్గింది; 172 మంది మరణించారు. నల్లగొండలో ఇద్దరు మరణించారు. వ్యాధి నివారణకు అదనంగా ఆరోగ్యశాఖ సిబ్బందిని నియమించి, అవసరమైన కట్టుదిట్టాలు చేస్తున్నారని ప్రభుత్వం ప్రకటించింది.

వరంగల్లు తాలూకా రాయపర్తి గ్రామంలో జూలై 26 లో అంతిమమైన వారంలో కలరావ్యాధి వచ్చింది. ఆ తరువాతి నరసన్నపేట తాలూకాకు వ్యాధి వ్యాపించింది. ఇంతవరకూ 124 మందికి ఈ వ్యాధి తగిలింది. 53 గురు మరణించారు.

అదనపు ఆరోగ్య సిబ్బందిని పంపించి, వ్యాధి నివారణకు అవసరమైన కట్టుదిట్టాలు జరిపిస్తున్నారు.

సమాజవికాస కేంద్రాల్లో జీపులు

న్యూఢిల్లీ, ఆగస్టు 18: సమాజవికాస కేంద్రాలు, జాతీయవిస్తరణ కేంద్రాలలో 1958 జూన్ 1 వరకు 2502 జీపులున్నట్లు సమాజవికాస, మంత్రి శ్రీ ఎస్. కె. జే రాజ్యసభకు తెలియజేశారు.

ప్రకటన వనుసరించి రాష్ట్రాలవారీగా ఆంధ్రప్రదేశ్‌లో 229, అస్సాం 89 బీహార్లు 265, బొంబాయి 316, మధ్యప్రదేశ్ 274, మద్రాసు 175, పంజాబ్ 168, ఉత్తరప్రదేశ్ 289, ఒరిస్సా 128, పశ్చిమబెంగాల్ 128, మైసూరు 75, రాజస్థాన్ 186, కేరళ 60, ఢిల్లీ 9, హిమాచల్ ప్రదేశ్ 29, త్రిపుర 10, మణిపూర్ 8, పుదుచ్చేరి 2, అండమాన్ నికోబార్ దీవులు 2, సాంఘికవిద్యా సంచాలక శిక్షణాకేంద్రాలలో 16 వున్నాయి.

రేడియో నాటిక పోటీలు

గెలిచిన వారికి బహుమతులు

హైదరాబాదు, ఆగస్టు 19: "కథా రచన సుస్థితిమైన కళ, మరి చాలా కథలు వస్తున్నవి. రేడియో కార్యక్రమాలలో ప్రసారానికని వ్రాయడం మరీ కష్టం. రచయిత చెప్పదలచిన భావాన్ని శ్రోతలు ఊహించుకునేటట్లు చెయ్యాలి అని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నిన్న సాయంకాలం అన్నారు. 'ఆకాశవాణి' ఆధ్వర్యాన ఏర్పాటైన నాటికల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను ముఖ్యమంత్రి ఇచ్చారు.

పోటీకి 42 నాటికలు వచ్చినవని ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం డైరెక్టరు శ్రీ నాయర్ చెప్పారు. అయితే వాటిలో ఏవి మొదటి బహుమతి ఇవ్వతగినవి కనిపించలేదనీ, రెండవ బహుమతీ, మూడవ బహుమతీ మాత్రమే ఇస్తున్నామనీ అన్నారు. శ్రీ కె. ఇవాళ్ వ్రాసిన "దృష్టి" నాటికకూ రెండవ బహుమతీ, శ్రీ సి. నరసింహం వ్రాసిన 'పరిచయం' నాటకకు రెండవబహుమతీ లభించినవి.

రెండవ బహుమతి వచ్చిన నాటికను శ్రీయుతులు ఎ. ఆనందమోహన్, బి. లక్ష్మీపతి, రాజేశ్వరరావు, కుమారి జానకీరాణి, శ్రీమతి హేమలతాదేవి గారలు నటించారు.

మూడవ బహుమతి నాటిక "పరిచయం"ను శ్రీయుతులు రామచంద్ర కాళ్యశ, విన్నకోట రామన్న పంతులు, ఎమ్. సుబ్బారావు, మాచి వెని, ఎస్. నాగభూషణం, రాధాకృష్ణ, శ్రీమతి సూర్యాదేవి నటించారు. విజయవాడ ఆకాశవాణి కేంద్రంనుంచి, శ్రీ బందా కనకలింగేశ్వరరావు నిర్వహణలో ఈ నాటిక ప్రసారమైనది. రెండవ బహుమతి నాటిక హైదరాబాదు ఆకాశవాణి కేంద్రంనుంచి శ్రీ స్థానం నరసింహారావు నిర్వహణలో ప్రసారమైనది.

ఈ రెండు కేంద్రాలనుంచి, ఇవాళ్ళ రేపూ కూడా ఈ నాటికలు ప్రసారమవుతవి.

విజయవాడ యువజన కాంగ్రెస్ కార్యవర్గం

విజయవాడ, ఆగస్టు 18: గత రాత్రి శ్రీ చంద్రాని పోతిన్న అధ్యక్షతన జరిగిన పట్టణ యువజన కాంగ్రెస్ సర్వసభ్యసమావేశంలో ఎన్నికలు నిర్వహించారు. కార్యదర్శి శ్రీ బుద్ధారాములు యింతవరకు జరిగిన కార్యకలాపాలు సమీక్షించి ఎన్నికల కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు. శ్రీ పిల్లా వేంకటరత్నం కవి సభ్యుల నుదేశించి యింతవరకు అధ్యక్ష కార్యదర్శులుగా వున్న వారికృషి ప్రశంసనీయమనీ, వారి పట్టుదలమూలంగా యీ సంస్థ స్వల్ప కాలంలో చాలా అభివృద్ధి గడించుకుందనీ, మళ్ళీ ఆ అధ్యక్ష కార్యదర్శులే ఆ పదవులు నిర్వహించడం వుచితమిని సూచించిన పిదప అధ్యక్షులుగా శ్రీ వాంద్రాని పోతిన్న గారిని, ప్రధాన కార్యదర్శిగా శ్రీ బుద్ధారాములు గారిని, యేక గ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా శ్రీ ఇనటూరి కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శులుగా శ్రీ శృంగవరపు జగ్గారావు, శ్రీ వల్లభనేని అర్జునరావు, కోశాధికారిగా శ్రీ గాదె మల్లికార్జునరావు ఎన్నికయినారు. కార్యవర్గం 15 మందికి మించకుండా నియమించేందుకు అధ్యక్షులకు అధికార మిచ్చారు.

హైదరాబాదువార్తలు

హైదరాబాదు, ఆగస్టు 19: అమ్మకంపన్ను అప్పీళ్ళ వివారణ ట్రిబ్యునల్ అధ్యక్షులు శ్రీ జి. భాస్కరరావు, శ్రీ ఎమ్. శ్రీరామమూర్తి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ క్రమశిక్షణ ఉల్లంఘన వ్యవహారాల వివారణ ట్రిబ్యునల్ అధ్యక్షులుగానూ, సభ్యులుగానూ ఉద్యోగాలలో ఈనెల 18 వ చేరారు.

* * *

మహబూబ్‌నగరం జిల్లా కలెక్టరు తాలూకా మద్దూరి గ్రామాన్ని వంటనే నల్లగొండజిల్లా దేవరకొండ తాలూకాలో కలుపుతూ ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసింది.

* * *

గ్రు 100-5 150 జేతిపం పద్ధతిలో తెలంగాణాలో అదనంగా 22 పంచాయతీ ఇన్‌స్పెక్టర్ ఉద్యోగాలను ప్రభుత్వం మంజూరుచేసిందని తెలిసింది.

పాలమూరుకు విద్యుద్దీపాలు: ప్రణాళికాప్రచారం

తాడేపల్లిగూడెం, ఆగస్టు 17: పాలమూరు గ్రామంలో ఈ నెల 15 వ తేదీ సాయంత్రం ఎలక్షనభ సభ్యుడు శ్రీ తుమ్మలపల్లి వీరభద్రరావు వీధి విద్యుద్దీపాలకు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో జరిగిన సభకు పంచాయతీ అధ్యక్షులు అధ్యక్షత వహించారు. సభికుల నుద్దేశిస్తూ శ్రీ వీరభద్రరావు రెండవ పంచవర్ష ప్రణాళిక లక్ష్యాలు, గ్రామ సహకారం, పంచాయతీ సమితులు మొదలగు వాటిగురించి ప్రసంగించారు. శ్రీ సుబ్బరాజు వందన సమర్పణచేశారు. రేడియో ప్రసారంకుకూడా శ్రీ తుమ్మలపల్లి వీరభద్రరావు ప్రారంభోత్సవం చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకున్నారు.

మనోల్లాసము కలిగించే చల్లదనమిచ్చు

బెంగాల్ కెమికల్స్

గోల్డ్ అమ్లా

హెయిర్ ఆయిల్

దీని శ్రేష్ఠత, సువాసన సాటిలేనివి ఒత్తుగా వెంట్రుకలు పెంచుటకు ఇదిఉత్తమమైనది

నేటి నుండే ప్రారంభించండి. పెరపాపు లన్నింటిలో లభించును.

బెంగాల్ కెమికల్

కలకత్తా: బొంబాయి: కాన్పూరు.

మద్రాసు రాష్ట్రమువకు డిస్ట్రిబ్యూటర్లు: మెసర్సు: ఆర్. ఎల్. గొండర్ & కంపెనీ రిగ్. బందరువీధి మద్రాసు.

ఆంధ్రరాష్ట్రమువకు డిస్ట్రిబ్యూటర్లు: మెసర్సు: సత్యనారాయణ ఫార్మసీస్, కుమ్మరివీధి, విజయవాడ & విజయనగరం.

మిక్

గంటల పంచాంగం

విలంబనామ సం॥ నిజశ్రావణ శు॥ పంచమి 1958 సం॥ ఆగస్టు 21 గురువారం

శు॥ పంచమి 14-9 వరా 22-27 శేష వర్జ్యం 6-31 కు వర్జ్యం రా 2-19 ల 3-52 కు.

శు॥ అష్టమి ఆగస్టు 22 శుక్రవారం

శు॥ అష్టమి 12 24, అనూ 21-36 వర్జ్యం రా 3-5 ల 4-39 కు.

ఆంధ్రపత్రిక

ఒకరు లేయని యొకరిందిక
పరపర మ్రియదు తన మనంబున తగు దా
నొంబంధ మని సేయుటనిక
పరాయణము పరమధర్మపథముల కెల్లన్
(మహాభారతము)

విలంబనామ సం॥ నిజశ్రావణ శు॥ పంచమి
గురువారం

పశ్చిమాసియా వ్యవహారాలు

లెబనాన్ నుంచి అమెరికా సేనలు, జోర్డాన్ నుంచి బ్రిటిష్ సేనలు నిర్నిబంధంగా, ఏ విధమైన షరతులూ లేకుండా వైదొలగాలని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ హెచ్చరించారు. ఐక్యరాజ్యసమితి పరిశీలనలో వున్న తీర్మానాలు పశ్చిమాసియా అసలు సమస్యను స్పృశించనైనా లేదని, సమస్యతో ప్రత్యక్ష సంబంధంగల రాజ్యాలను వదిలి అగ్రరాజ్యాల ప్రతినిధులు సమితి ప్రాంగణంలో జరిపే సమాలోచనలు నిరర్థకమని ప్రధానమంత్రి అభిప్రాయపడుతున్నారు. లెబనాన్ నుంచి సేనలను ఉపసంహరించడానికి అమెరికా సిద్ధంగానే వున్నది. ప్రస్తుతం లెబనాన్‌లో వున్న సమితి పరిశీలక బృందాన్ని పెంచడానికి అమెరికా, సోవియట్ రష్యా విదేశాంగ మంత్రుల మధ్య అంగీకారం కుదిరినట్లు కన్పిస్తుంది. జోర్డాన్ నుంచి బ్రిటిష్ సేనల ఉపసంహరణే ఒకసమస్యగా వుంటున్నది. ఇరాక్‌లో వలెనే జోర్డాన్‌లోనూ "విప్లవం" ప్రజ్వరిల్లే అవకాశాలు లేకపోలేదు. ఈపరిణామాన్ని నివారించడానికి తగిన ఏర్పాట్లు జరిగేవరకూ బ్రిటిష్ సేనల ఉపసంహరణ జరగదన్న విషయం స్పష్టం. ఇరాక్‌లో ప్రారంభమైన దౌర్జన్య చర్యలు జోర్డాన్‌కు వ్యాపింపకుండా చూచేందుకే బ్రిటన్, జోర్డాను రాజు అభ్యర్థనపై ఆ ప్రాంతానికి సేనలను పంపింది.

ఐక్యరాజ్య సమితి కార్యదర్శి శ్రీ డాగ్ హామర్‌షెల్డ్ పశ్చిమాసియాలో ఏర్పడిన పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. పశ్చిమాసియా రాజ్యాల స్వాతంత్ర్య సంరక్షణ విషయంలో కొన్ని ప్రత్యేకఏర్పాట్లు అవసరమని శ్రీ హామర్‌షెల్డ్ అభిప్రాయపడ్డారు. ఆ ప్రకారం వారొక ప్రత్యేక పథకాన్ని తయారు చేశారు. ఈ పథకానికి అధిక సంఖ్యాకులు సుముఖంగా వున్నట్లు కన్పిస్తున్నది. అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవరు సమితి ప్రత్యేక సమావేశంలో పశ్చిమాసియా వ్యవహారాలను సర్దుబాటు చేయడానికి ఒక ప్రణాళికను ప్రతిపాదించారు. ఈ ప్రణాళిక, రష్యాకు పశ్చిమాసియాలోని కొన్ని రాజ్యాలకు అంగీకారంగా లేదు. అయినా ఐక్యరాజ్య సమితిలో పశ్చిమాసియాపై సంప్రతింపులు జరుగుతూనే వున్నవి. సర్వసభ్య సమావేశంలో వివిధ తీర్మానాలపై చర్చలు సాగుతూనే వున్నవి. పరిష్కార మార్గం మాత్రం లభించలేదు.

పశ్చిమాసియాలోని అన్ని రాజ్యాల సమస్యలూ ఒకే రకమైనవికావు. కనుక పశ్చిమాసియా అంతటికి ఒకే పథకాన్ని తయారు చేయడంవల్ల ఆ ప్రాంతానికి సంబంధించిన సమస్యలు పరిష్కారం కావు. అగ్రరాజ్యాలు ఏ సమస్య కాసమస్యను పరిశీలించి, పరిష్కార మార్గాలను అన్వేషించడానికి అలవాటుపడలేదు. వర్తమాన వ్యవహారాలను గమనించక, గత చరిత్రను విచారించడం వల్ల సులభంగా పరిష్కారం అయ్యే సమస్యలు క్లిష్టమైపోతున్నవి. అందువల్లనే ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ సమితి తీర్మానాల్లోని పదజాలంకంటే ఆ తీర్మానాలను రూపొందించిన వారి ఆంతర్యం ముఖ్యం అని ప్రకటించారు.

పశ్చిమాసియా రాజ్యాలు రెండు వర్గాలుగా ఏర్పడినవి. ఒకవర్గం పశ్చిమ రాజ్యాలకు అత్యంత సన్నిహితంగా వుంటున్నది. మరొక వర్గం తాటస్థ్యాన్ని పాటిస్తూనా రష్యాతో సన్నిహిత సంబంధాలను ఏర్పరచుకుంటూ, పశ్చిమ రాజ్యాలపట్ల కొంత విరోధభావం కలిగి వుంటున్నది. పశ్చిమాసియాలో ప్రారంభమైన అల్లరులుగాని, జరుగుతూవున్న హత్యలుగాని పశ్చిమ రాజ్యాలతో సన్నిహిత సంబంధాలుండిన దేశాలకే పరిమితమై వుండడం గమనింపతగి వున్నది. అందువల్లనే పశ్చిమాసియా వ్యవహారాల్లో పశ్చిమరాజ్యాలు ప్రత్యక్షంగా జోక్యం కల్గించుకోవలసి వస్తున్నది. లెబనాన్ విదేశాంగ మంత్రి ప్రసంగం పశ్చిమ రాజ్యాలకు అనుకూలంగా వుంటున్న అరబ్ రాజ్యాలు ఎదుర్కోవలసివస్తున్న సమస్యలను స్పష్టంగా వివరించినది. ఇంతవరకు ఏ వర్గమూ, ఏ రాజ్యమూ పశ్చిమాసియా దేశాల సమస్యలను నిష్పాక్షికంగా, ఆ దేశాల శ్రేయస్సును ప్రధానంగా భావించి పరిశీలించలేదు.

ఐక్యరాజ్యసమితి ప్రమేయంవల్ల లెబనాన్, జోర్డాన్ వ్యవహారాలు తాత్కాలికంగా పరిష్కారం కావచ్చును. పశ్చిమాసియా సమస్యలు మాత్రం శాశ్వతంగా పరిష్కారం కావు. ఈ సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నిస్తున్నవారు సమస్యల స్వభావాన్ని తెలుసుకొనడానికి ప్రయత్నింపవలసి వుంటుంది.

ఢిల్లీలో నీటిఎద్దడి: పార్లమెంటు లాబీల్లో కూడా నీరు లభించడం లేదు.

చేనేత పారిశ్రామికులు ఉపయోగించే నూలుపై అమ్మకంపన్ను రద్దుకు ఆలోచన

కేంద్ర సహకార సంఘాలకు సాలీనా రు 20 లక్షలు ఋణం: మంత్రి వెల్లడి

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 20: చేనేత పారిశ్రామికులు ఉపయోగించే నూలుపైనా, చేనేత పారిశ్రామికులకు కేంద్ర సహకార సంఘాలు అమ్మే నూలుపైనా అమ్మకంపన్నును రద్దుచేయాలనే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తోందని ఆంధ్రప్రదేశ్ శాసనసభలో పారిశ్రామికమంత్రి శ్రీ అనగాని భగవంతరావు ప్రకటించారు.

బేరాలు మందంగాఉన్న సమయంలో ప్రాథమిక చేనేత పారిశ్రామిక సంఘాలనుండి చేనేతవస్త్రాలను కొనేందుకు రాష్ట్రంలోని కేంద్ర చేనేత సహకార సంఘాలు రెండింటికీ పది లక్షల రూపాయల వంతున ప్రతిసంవత్సరం ఋణం ఇచ్చే విషయంకూడా ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్లు ఆయన వెల్లడించారు.

చేనేత పారిశ్రామికుల పరిస్థితి గుర్తర్హంగా ఉన్నదని నేడు శాసన సభలో శ్రీ ప్రగడ కోటయ్య (కాంగ్రెస్) చెప్పిన విషయంపై మాట్లాడుతూ శ్రీ భగవంతరావు పైవిషయాలు వెల్లడించారు.

చేనేత పరిశ్రమకు సహాయం చేయడానికి ప్రభుత్వం పరిశీలిస్తున్న విషయాలను మంత్రి తెలియజేశారు. "సమంజసమైన ధరలకు కేంద్ర చేనేత సంఘాలనే చేనేత పారిశ్రామికుల సహకార సంఘాలకు నూలు సరఫరాచేసే పథకం, ఈ బేరంలో వచ్చే లాభాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భరించడం అనే ప్రతిపాదనలు కూడా పరిశీలనలో ఉన్నాయి. కేంద్ర చేనేత సహకార సంఘాలు కొనే నూలుపై ఉండే అంతర రాష్ట్రీయ అమ్మకం పన్ను మొత్తాన్ని విరాళంగా ఇవ్వాలని అఖిల భారత చేనేత పారిశ్రామిక సంఘానికి సూచించే విషయం ప్రభుత్వం ఆలోచిస్తోంది" అని ఆయన తెలిపారు.

గత ఏప్రిల్‌లో చేనేత వస్త్రాల అమ్మకాలపై రూపాయకు 12 నయా పైసలవంతున ఇచ్చిన ముదరాను ఎల్లకాలం ఉంచాలనీ, వ్యాపారం మందంగా ఉండే సమయంలో మరో ఆరు నయా పైసలు ముదరా ఇవ్వాలనీ చేనేత పారిశ్రామికులు చేసిన సూచనలపై భారత ప్రభుత్వానికి ఆంధ్ర ప్రభుత్వం ఈ ప్రతిపాదనలను పంపిందన్నారు.

చేనేత పరిశ్రమ ఇక్కట్లు తీరడానికి ధోతీలను, చీరల ఉత్పత్తిని ప్రత్యేకం చేసే పరిశ్రమకే కేటాయించాలని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం సిఫార్సు చేసిందని కూడా శ్రీ భగవంతరావు ప్రకటించారు.

వస్త్ర పరిశ్రమలో వివిధ రంగాలకు కేటాయించిన వస్త్రోత్పత్తిని, చేనేతపరిశ్రమపై దానికిగల ప్రభావాన్ని పరిశీలించవలసిందని కేంద్ర ప్రభుత్వాన్ని ఆంధ్ర ప్రభుత్వం కోరింది. చేనేత వస్త్రాన్ని ప్రధానంగా ఉత్పత్తిచేసే రాష్ట్రాలను ఈ విషయంలో సంప్రదించాలి.

రాష్ట్ర ప్రభుత్వం చేసిన సూచనలను పరిశీలిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం తెలియజేసిందనీ 1958 డిశెంబరు ఆఖరువరకూ ఆరువయా పైసల ప్రత్యేకముదరా సొకర్యాన్ని కొనసాగించవలసిందని భారతప్రభుత్వానికి సిఫార్సు చేయవలసిందిగా అఖిల భారత చేనేత పారిశ్రామిక సంఘాన్ని రాష్ట్రప్రభుత్వం కోరిందనీ మంత్రి తెలిపారు.

రాష్ట్రంలోని చేనేత పారిశ్రామికుల దుస్థితిని వివరిస్తూ, రెండు కేంద్ర చేనేత సహకార సంఘాలలోను సు 60 లక్షలు విలువగల వస్త్రాలు, ప్రాథమిక సహకార సంఘాలలో సు 80 లక్షల విలువగల వస్త్రాలు నిల్వవున్నాయని శ్రీ ప్రగడ కోటయ్య తెలిపారు. ద్వితీయ ప్రణాళికాలక్ష్యాలను వస్త్ర పరిశ్రమలు 1957 ఆఖరుకే చేరుకున్నాయనీ, నీటి ఎగుమతులు తగ్గాయనీ, దీనికి తోడు యజమానులకు రు 20 కోట్ల లాభంవచ్చే సౌకర్యం చేశారనీ అన్నారు. చేనేతవస్త్రాలు నిల్వవుండడంతో పాటు నూలు ధరలు పెరిగిన పరిస్థితిని ఎదుర్కోవలసి వచ్చిందనీ, ఈ ధరలు 15% నుండి 50% వరకూ పెరిగాయనీ అన్నారు. ప్రపంచయుద్ధ సమయంలో ప్రభుత్వం అవలంబించిన ధరల విధానాన్ని అనుసరించాలని ఆయన సూచించారు.

తెలంగాణా ప్రాంతంలో త్వరలోనే కొత్త బస్సుమార్గాలు

శాసనసభలో ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాదు, ఆగస్టు 20: తెలంగాణా ప్రాంతంలో త్వరలోనే బస్సు మార్గాలను ఎక్కువ చేసే ఉద్దేశం వున్నదని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు శాసనసభలో తెలియచేశారు.

ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ బి. సత్యలింగం వేసిన ప్రశ్నకు ప్రత్యుత్తరంగా ముఖ్యమంత్రి ఇంకా అన్నారు: నిజామాబాదు, ఖమ్మంమెట్టు, మహబూబ్‌నగర్, కరీంనగర్, నల్లగొండ, అదిలాబాదుజిల్లాలో 20 కొత్తమార్గాలు ఏర్పడతాయి.

1956-57 లో తెలంగాణా ప్రాంతంలో 5 బస్సులకు నిలిపివేయటమయింది.

కృష్ణాజిల్లాలో రజాకార్ సంస్థ 56 మార్గాలలో బస్సులు నడుపుదామనుకొన్నది కాని, రెండు మార్గాలలోనే నడుపుతున్నది.

విజాంనవాబుకు వున్న కార్లసంపద

శ్రీ కె. వెంకటరెడ్డి ప్రశ్నకు జవాబుగా శ్రీ సంజీవరెడ్డి ఇట్లా అన్నారు. విజాంనవాబుకు 84 మోటారు కారు, 2 డెలివరీ వానులు 10 బస్సులు, 2 ట్రక్కులు, 4 ఆటో 8 కార్లు, 2 జీపు కార్లు వున్నాయి. మోటారు సైకిళ్ళు, విలాసవాహనాలు లేవు. విజాం నవాబు కార్లకు, ఇతర కార్లకువలె కాక, వేరే 'శ. శే' అనే రిజిస్ట్రేషను మార్కు వుంటుంది. అంటే కింగ్ కోఠీ సిరీస్ అన్నమాట.

ఒక సభ్యుడు ఆంధ్రలోని 'కింగ్' (రాజు) కు అర్థమేమిటని అడుగగా సభాపతి శ్రీ కాళోశ్వరరావు అక్కడ 'కింగ్' అంటే రాజు అని అర్థం కాదన్నారు. కొవాలి సభ్యుడు కూడా ఆమాటను తగిలించుకోవచ్చునని నిజాము నవాబు ఏమీ అభ్యంతరం చెప్పరనీ కూడా అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి అందుకొని, హైదరాబాదు ఫార్మర్ ముఖ్యమంత్రి పామిజల్ వుండేవారనీ, కొన్నాళ్ళు 'మా' కొలువనీ సమర్థించారు.

పాక్‌లో అమెరికా నిపుణుని పోషణ

కరాచీ, ఆగస్టు 19: పాకిస్తాన్‌లోని ప్రతి అమెరికా నిపుణునికీ పగటున పెలకు 12 వేల రూపాయల ఖర్చును పాకిస్తాన్ ప్రభుత్వం భరిస్తోందనీ 'డాన్' పత్రిక వెల్లడించింది.

ఈ నిపుణులలో అయా పదవులకు తగినవారు కొరవని పాకిస్తాన్ ప్రభుత్వం నియమించిన విదేశ సహాయపరిశీలక సంఘం తెలిపిందని కూడా ఈ పత్రిక ప్రచురించింది.

అంగ్లో-అమెరికన్ దురాక్రమణ

సౌది అరేబియా ప్రధాని విమర్శ

కైరో, ఆగస్టు 19: లెబనాన్, జోర్డాన్‌లలో ఆంగ్లో అమెరికన్ సైన్యాలు దిగడం దురాక్రమణేనని సౌది అరేబియా యువరాజు ప్రధాని శ్రీ ఫైజల్ విమర్శించారు.

సంయుక్త అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడైన నాసర్‌తో మూడురోజులపాటు చర్చలు జరిపి శ్రీ ఫైజల్ నిన్నరాత్రి సౌది అరేబియా వెళ్ళిపోయారు.

ఈ చర్చలవల్ల తమ రెండుదేశాల మధ్య అనుమానాలు, సందేహాలు అన్నీ నివృత్తి అయినాయనీ జాతీయ అంతర్జాతీయ వ్యవహారాలు సహా అన్ని రంగాలలోనూ పరస్పర విశ్వాసం, ఆన్యోన్య సహకారం తిరిగి నెలకొన్నాయని శ్రీ ఫైజల్ ఆర్ ఆహ్రాం వార్తా పత్రికా విలేకరితో చెప్పారు.

ఇజ్రేల్ జోర్డానపై దండయాత్ర జరిపితే సౌది అరేబియా ఏం చేస్తుందని అడిగగా "బల ప్రయోగంతో ఇజ్రేల్ దురాక్రమణను ప్రతిఘటిస్తాం. ఈ విషయంలో అరబ్ రిపబ్లిక్ ఇరాక్ సౌదీ మా వైఖరి ఒక్కటే" అన్నారాయన.

కొండచరియపడి అయిదుగురి మృతి

బెల్లాంపల్లి దుస్సంఘటన

బెల్లాం, ఆగస్టు 19: రైబాగ్‌లో ఒక కొండచరియ విరిగిపడి అయిదుగురు ఉన్నపాళంగా మరణమైనారు. మరో నలుగురు గాయపడ్డారు.

ఒక భవనాన్ని నిర్మించటంకోసం, అనేకమంది, ఒక కొండపాదంవద్ద మట్టి త్రవ్వుతూ ఉండగా యీ ప్రమాదం సంభవించింది. యిక్కడికి అందిన వార్తలను బట్టి తెలుస్తున్నది.

ఈ సమాచారం తెలియటంతోనే, జనం పరుగెత్తుకొని వచ్చి, కొండచరియకింద ఆనగారిపోయిన వారి శవాలను త్రవ్వి తీశారు. గాయపడ్డవారికి ప్రథమ చికిత్స చేశారు.

రైలు ప్రమాదంలో 22 గురికి గాయాలు

పాట్నా, ఆగస్టు 20: గత రాత్రి రేవల్‌గంజ్ స్టేషన్‌లో ఒక పాసింజరు బండి ఇంజనూ, పార్సిల్ పెట్టె, 8 వ తరగతి ప్రయాణికుల పెట్టె పట్టాలు తప్పి నందున 22 మంది గాయపడ్డారు. వీరిలో ముగ్గురికి మోపైనగాయాలు తగిలాయి.

ఈబండి స్టేషనోకి నడుతూ అంతకు ముందు అక్కడివున్న వాగన్లను గుద్దుకున్నందున ఈప్రమాదం తిట్టడించినట్లు రైల్వే అధికారులు ప్రకటించారు.

పశ్చిమ ఇరాన్ భూకంపంలో ఇప్పటికి 135 శవాల ఆచూకీ

తెహరాన్, ఆగస్టు 19: పశ్చిమ ఇరాన్‌లో సంభవించిన భూకంపంలో, యింతవరకు 135 శవాలు కనిపెట్టబడ్డాయనీ, ఇరాక్‌లో రెడ్ క్రాస్ ప్రతినిధులు సంస్థ రెడ్‌లయనీ అండ్ సన్ సొసైటీ ప్రకటించింది.

ఈ కంపం, గాలిరూడా యింకా అక్కడక్కడ ఉన్నదనీ, యింగులో 6 పల్లెలు, 50 పెంకిలకు ప్రమాదం సంభవించి పరిశీలించవలసి వచ్చిందనీ, యింకా అధిక ప్రమాదాలు సంభవించాయనీ తెలుస్తున్నది.

సెప్టెంబరు 10, 15 తేదీల మధ్యప్రధానుల సమావేశం

శ్రీ నెహ్రూకు శ్రీ నూన్ సూచన

కరాచీ, ఆగస్టు 19: భారత, పాకిస్తాన్ ప్రధానుల సమావేశం సెప్టెంబరు 10, 15 తేదీలమధ్య జరగాలని శ్రీ నెహ్రూకు పాకిస్తాన్ ప్రధాన మంత్రి శ్రీ నూన్ సూచించారని ఇక్కడి అధికారవర్గాలద్వారా తెలిసింది. ఢిల్లీ రావలసిందిగా శ్రీ నెహ్రూ పంపిన ఆహ్వానాన్ని శ్రీ నూన్ అంగీకరించారనికూడా వీరు వెల్లడించారు.

ప్రవేశపెట్టిన తీర్మానాన్ని పోలెండు బలపరుస్తుందని శ్రీ రావాకి ప్రకటించారు.

సైనిక సంబంధాల రద్దు

పశ్చిమాసియా దేశాలతో పశ్చిమ రాజ్యాలకు ఉన్న సైనిక పొలక-పాలిత సంబంధాలు అంతం కావాలని, వాణిజ్య సంబంధాలు మాత్రమే ఉండాలని బర్మా కాశ్మీరప్రతినిధి శ్రీ థాంట్ చెప్పారు.

"పశ్చిమాసియా దేశాలు నూనె విక్రయంవల్ల లభించే ఆదాయంపై ఆధారపడి ఉన్నవి. విదేశాలు సరఫరా చేసే నూనెపై పశ్చిమదేశాలు ఆధారపడి ఉన్నవి. ఈ వాస్తవాన్ని గుర్తించితే పశ్చిమాసియా సమస్య పరిష్కారానికి సమీపమైన మార్గం గోచరిస్తుం"దని శ్రీ థాంట్ చెప్పారు.

పాకిస్తాన్ ప్రతిపాదనలు

పాకిస్తాన్ శాశ్వతప్రతినిధి అలీఖాన్ రాకుమారుడు పశ్చిమాసియా సమస్య పరిష్కారానికి కొలువు సూత్రాల పథకం ప్రతిపాదించారు.

ఆ సూత్రాలు ఇవి. 1. బ్రిటన్ అమెరికాలు సైనికసహాయం కోరడంలో జోర్డాన్ లెబనాన్ దేశాలు తమ సార్వభౌమాధికారం వినియోగించుకొన్నవని, వాటిజోరిక మన్నించడంలో బ్రిటన్ అమెరికాలు కూడా తమ సార్వభౌమాధికారం వినియోగించుకొన్నవని సమితి గుర్తించవలసి ఉన్నది.

2. లెబనాన్‌లో ఇటీవలే జరిపిన చర్యలను కొనసాగించకుండ. ఆ ప్రాంతంలో స్థిరత్వం పెంపొందించడానికి అవసరమయ్యే చర్యలు సూచించమని సమితి ప్రధాన కార్యదర్శిని కోరడం.

3. సమితి పోలీసుబలం నిర్మించడానికి నిర్ణయిస్తూ, ఈ సందర్భంలో జరపవలసిన చర్యలు సూచించమని సమితి ప్రధాన కార్యదర్శిని కోరడం.

4. అరబ్ దేశాల అవసరాలకు కోరికలకు అనుగుణంగా అరబ్ ప్రాంతీయ అభివృద్ధిసంస్థ స్థాపనకు తోడ్పడడం.

ఆదరణ సాధ్యమైనంత త్వరలో లెబనాన్ జోర్డాన్‌లనుంచి ఆంగ్లో అమెరికన్ సేనలను ఉపసంహరించాలని పరోక్ష దురాక్రమణను పరిశీలించి సమితి ప్రధాన కార్యదర్శి మరుపటి పాధారణ సర్వసభ్య సమావేశానికి నివేదిక సమర్పించాలని కూడా అలీఖాన్ రాకుమారుడు సూచించారు.

ఆఫ్రికా ఆసియా దేశాల తీర్మానం

పశ్చిమాసియా విషయంలో సమితి ప్రత్యేకసమావేశంలో ప్రతిపాదించే నిమిత్తం తయారుచేసిన తీర్మానం ముసాయిదాను పరిశీలించడానికి ఆఫ్రికా ఆసియా దేశాల ప్రతినిధుల బృందం ఈ వేళ సమావేశమైనది.

ఈ తీర్మానం కూడా ఏడు పశ్చిమ రాజ్యాలు ఈవేళ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని పోలిఉంటుందని, అయితే దానిలో "జోర్డాన్ లెబనాన్ దేశాల నుంచి ఆంగ్లో అమెరికన్ సైన్యాలను త్వరలో ఉపసంహరించా"లనే ప్రతిపాదన ఉంటుందని అభిజ్ఞవర్గాలవారు చెప్పారు.

ఈవర్గంలో 28 దేశాల ప్రతినిధులు ఉన్నారు. సింహళీశాశ్వత ప్రతినిధి సర్ కొండా కొరియా ఈ నెలలో అధ్యక్షుడుగా వ్యవహరిస్తున్నారు. ఆంగ్లో అమెరికన్ సైన్యాలను ఉపసంహరించాలనే ప్రతిపాదన ఉన్న తీర్మానానికి అధిక సంఖ్యాకదేశాల ఆమోదం సంపాదించడానికి సర్ కొండా చాలా కృషి చేస్తున్నారు.

ఈలాంటి ప్రతిపాదన పశ్చిమ రాజ్యాల తీర్మానంలోలేని కారణం చేత అది కొన్ని ఆఫ్రికా ఆసియా దేశాలకు అంగీకారయోగ్యంగా లేదని అభిజ్ఞవర్గాల వారు చెబుతున్నారు.

సమితి ప్రధాన కార్యదర్శి ఆరబ్ దేశాల ప్రభుత్వాలతో సంప్రతించిన మీదట సమితి ప్రణాళికకు అనుగుణంగా తీర్మానం లక్ష్యాలు నెరవేర్చడానికి తగు ఏర్పాటు చేయాలని ఆఫ్రికా ఆసియా దేశాల ప్రతినిధులు పరిశీలిస్తున్న తీర్మానంలో ఉన్నది.

లెబనాన్‌నుంచి కొంత సైన్యాన్ని అమెరికా ఉపసంహరించడాన్ని హర్షిస్తూంటూ, లెబనాన్ జోర్డాన్‌ల నుంచి ఆంగ్లో అమెరికన్ సైన్యాల ఉపసంహరణ "త్వరలో" జరగాలని, ఆకాంక్షయై సమితి ప్రధాన కార్యదర్శి పి పెంబరు 15 వ తేదీలోగా సమితి సర్వసభ్య సమావేశానికి నివేదిక సూచనలు సమర్పిస్తున్నది.

ప్రతిపాదిత తీర్మానం ప్రకారం సమితి విదేశాంగ మంత్రి శ్రీ డీమిత్రీ షెపిలోవ్ ఇక్కడికి వచ్చారు.

పాలుకు అధ్యక్షుడైన విదేశాంగ మంత్రి [illegible] అరబ్ రిపబ్లిక్ [illegible] ప్రతినిధి [illegible] ప్రయత్నిస్తున్నారు తెలుస్తున్నది.

ఢిల్లీలో ప్రధానమంత్రుల సమావేశాన్ని సూచిస్తూ శ్రీ నెహ్రూ వ్రాసిన లేఖకు సమాధానంగా శ్రీ నూన్ వివరంగా తెలియచేశారు. శ్రీ నెహ్రూ వ్రాసిన లేఖ కరాచీకి ఈ ఉదయం అందిందనీ, ఈ ఉత్తరం అందగానే శ్రీ నూన్ జవాబు వ్రాశారనీ వీరు అన్నారు.

ప్రధానమంత్రుల సమావేశం ఎంత కాలం జరిగేది, సరిహద్దు సమస్యలు మినహా ఉభయదేశాలకు సంబంధించిన ఇతర సమస్యలను వీరు సంప్రదించేదీ, లేనిదీ తెలియదు. అయితే ప్రధాన మంత్రులిద్దరు సమావేశం కొనసాగిస్తూ వివిధసమస్యలను చర్చించే అవకాశాన్ని త్రోసివేయలేమని ఒకరు అన్నారు.

ఆగస్టు 30 వ తేదీకి ముందుగానైనా కార్యదర్శుల సమావేశం జరపడానికి పాకిస్తాన్‌కు అభ్యంతరం లేదనికూడా వీరు అన్నారు.

నెహ్రూతో లాహోర్ లీగ్ అధ్యక్షుని చర్చ

న్యూఢిల్లీ, ఆగస్టు 19: ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూను ఆయన నివాస గృహంలో లాహోర్ ముస్లిం లీగు అధ్యక్షుడు నవాబ్ జాదా రషీద్ అలీఖాన్ కలిసికొన్నారు.

ఢిల్లీలో ముస్లిం లీగు మండలి సమావేశంలో పాల్గొనాలని లాహోర్ వెడుతూ, పాత మిత్రులను చూసేందుకు శ్రీ ఖాన్ ఇక్కడికి వచ్చారు. రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ నుకూడా ఈయన కలిసికొంటారు.

శ్రీ నెహ్రూతో ఈయన 40 నిమిషాలపాటు మాట్లాడారు. "ఐదున్నర సంవత్సరాల అనంతరం శ్రీ నెహ్రూను కలిసికొన్నాను. మా కుటుంబాల ఉభయ వైపిళ్లిపాటు మైత్రి సంబంధాలు ఉన్నాయి" అన్నారు శ్రీ ఖాన్.

సరిహద్దులలో కొట్లాటలు, కాశ్మీర సమస్య, ఉభయ దేశాల సంబంధాలను గురించి సంప్రతింపులు జరిగినట్లుకూడా ఆయన తెలిపారు.

భారత, పాకిస్తాన్‌లు పొరుగు రాజ్యాలు కావడంవల్ల ఒకరినుండి మరొకరు దూరంగా పారిపోలేనివి, వారు పొరుగువారిగా ఉండాలనీ, సరిహద్దులలో కొట్లాటలు జరపడం తెలివితక్కువని శ్రీ నెహ్రూ అన్నారని ఆయన వల్లడించారు.

కొట్లాటలే వివాదంలో 1948 లో కుదిరిన ఒప్పందాన్ని పాకిస్తాన్ అమలు చేయలేదనీ, ఈ సమస్యను కొరుగ్యా దృష్టితోనే భారతప్రభుత్వం పరిశీలిస్తుందనీ శ్రీ నెహ్రూ తెలిపారన్నారు.

వివాదాలు ఒత్తిడిలేకుండా శాంతియుతంగా కాశ్మీర్ సమస్యను పరిష్కరించుకోవడమే మంచిదనీ, ఇతరుల జోక్యంవల్ల ఫలితాలు యేమీ ఉండవని ఆనేకమార్లు స్పష్టమైందనీ శ్రీ నెహ్రూ అభిప్రాయమన్నారు.

పాకిస్తాన్ ప్రభుత్వ విదేశాంగ విధానాన్ని ముస్లింలీగు సమర్థించడంలేదనీ, అరబ్ రాజ్యాలతో మైత్రిని ఈ పార్టీ కోరుతోందనీ ఆయన అన్నారు.

కాశ్మీర్ సరిహద్దులో తగిన రక్షణ ఏర్పాట్లు

శ్రీనగర్, ఆగస్టు 19: పాకిస్తాన్ దాడులవల్ల ఎలాంటి చిక్కూ కలగకుండా జమ్ము, కాశ్మీర్ రాష్ట్రాల సరిహద్దులలో తగిన రక్షణ ఏర్పాట్లు చేసినట్లు శాసనసభలో పునరావాసశాఖా మంత్రి శ్రీ మహాజన్ తెలిపారు.

పాకిస్తాన్ ఆక్రమణ ప్రాంతంలో ఉన్న కొందరికుల ధామములను గురించి పరిహారం కోరే విషయమై భారతప్రభుత్వంతో సంప్రతింపులు జరుగుతున్నట్లు కూడా ఆయన తెలిపారు.

దానిలో ఉన్నది.

ప్రత్యేకంగా తీర్మానం ప్రతిపాదించాలా, లేక పశ్చిమ రాజ్యాలు సవరణ ప్రతిపాదించాలా అన్న విషయం కూడా ఈ వారం పరిశీలిస్తుందని తెలుస్తున్నది. ఏమే దేశాలుకలిసి ఈ తీర్మానం ప్రవేశపెడేది తెలియదు.

పశ్చిమరాజ్యాల వైఖరి

ఈలోగా తమ తీర్మానానికి ఇంక ఎలాంటి సవరణలు అంగీకరించమని పశ్చిమ రాజ్యాలవారు ఈవేళ ప్రకటించారు. ఆ తీర్మానం ముసాయిదాను చేయడంలో చాలావరకు సమాధానపరచి వచ్చినదని వారన్నారు.

[illegible] విదేశాంగ మంత్రి శ్రీ డీమిత్రీ షెపిలోవ్ ఇక్కడికి వచ్చారు.

[illegible] అరబ్ రిపబ్లిక్ [illegible] ప్రతినిధి [illegible] ప్రయత్నిస్తున్నారు తెలుస్తున్నది.

భూమి సంస్కరణల బిల్లు

తెలంగాణా ప్రాంతీయసంఘానికి పంపించే నవసరంలేదని నిర్ణయం

అధికాహారోత్పత్తికి బిల్లు తోడ్పడదని సభ్యుల విమర్శ

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాదు, ఆగస్టు 19: రెవెన్యూమంత్రి శ్రీ కళా వెంకట్రావు శాసనసభలో ప్రతిపాదించిన గరిష్ఠ భూమి ప్రమాణం నిర్ణయించే బిల్లును ముందు తెలంగాణా ప్రాంతీయసంఘం పరిశీలనకు పంపించనవసరంలేదని సభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు యివాళ ఆంధ్రప్రదేశ్ శాసనసభలో నిర్ణయం ఇచ్చారు.

సభాపతి నిర్ణయం ఇలా ఉన్నది: "ఈ బిల్లులో ప్రధానంగా షెడ్యూలు అంశాలు లేవు. భూవసతి గరిష్ఠ ప్రమాణం సంగతిని మాత్రమే ఈ బిల్లు ప్రధానంగా ప్రస్తావిస్తోంది. ప్రభుత్వానికి సంబంధించిన ప్రస్తావనాంశాలుగా మాత్రమే షెడ్యూలు అంశాల సంగతి ఇందులో వున్నది."

షెడ్యూలు అంశాలలో ఒకటైన వ్యవసాయం సంగతిని, ఆ తరువాత దశలోనే అయినా సహకార వ్యవసాయం సంగతిని ఈ బిల్లు ప్రస్తావిస్తోంది. కనుక తెలంగాణా ప్రాంతీయ సంఘం ముందు దీనిని పరిశీలించడం అవసరమని డాక్టరు మంత్రి చెన్నారెడ్డి చెప్పిన ఆక్షేపణ కారణంగా ఈ నిర్ణయం అవసరమైనది. పూర్వ హైదరాబాదు ప్రభుత్వం అనుబంధాలలోకి తెచ్చిన శాసనాలలోని నిబంధనలను కూడా ఈ బిల్లు మార్చుతుంది. కనుక దీనిని మొదట తెలంగాణా ప్రాంతీయ సంఘం పరిశీలించడం అవసరమని డాక్టరు చెన్నారెడ్డి అభిప్రాయపడ్డారు.

డాక్టరు చెన్నారెడ్డిఅభిప్రాయాన్ని శ్రీయుతులు కె. ఎల్. నరసింహారావు, బసవ పున్నయ్య, బి. శేషారెడ్డి, కె. రామచంద్రారెడ్డి గారలు బలపరిచారు. బిల్లును తెలంగాణా ప్రాంతీయ సంఘం పరిశీలనకు పంపించ నవసరం లేదని శ్రీ బి. శ్రీరామమూర్తి అన్నారు.

ప్రాంతీయ సంఘాన్ని ఏర్పాటు చేస్తూ జారీచేసిన ఉత్తరువులోని అయిదవ పేరా ప్రకారం షెడ్యూలు అంశాల ప్రస్తావన ప్రధానంగా గల బిల్లులను మాత్రమే తెలంగాణా ప్రాంతీయ సంఘం పరిశీలనకు పంపించాలని డా॥ చెన్నారెడ్డి చెప్పిన ఆక్షేపణను వ్యతిరేకిస్తూ రెవెన్యూమంత్రి శ్రీ కళా వెంకట రావుఅన్నారు. ఇంకా ఇల్లాఅన్నారు: "ఒక బిల్లులో అనేక అంశాలు వుండవచ్చు. అయితే బిలులోని ప్రధాన అంశాలకు షెడ్యూలు అంశాలకూ సంబంధం వున్నదా లేదా అన్నదే నిర్ణయించవలసిన ప్రధానాంశం."

"ఇప్పటి భూవసతులూ, ఇకముందు సంపాదించే భూవసతులకూ గరిష్ఠ ప్రమాణాన్ని నిర్ణయించడం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ భూముల పరిమితి నిర్ణయం బిల్లు ప్రధానోద్దేశం లేదా ఆబిల్లుస్వభావం. భూమి యాజమాన్యం హక్కులలో మార్పులు తీసుకువచ్చే అధికారాన్ని రాజ్యాంగం రాష్ట్రప్రభుత్వానికిస్తోంది. రాష్ట్రాల అంశాల జాబితాలోని "భూమి హక్కు లేదా భూమిపై హక్కు" అనే మాటలు ఆధారంగా ఈ బిల్లులోని ప్రధాన నిబంధనలు అయిన వ్యవసాయ భూముల గరిష్ఠ ప్రమాణం నిర్ణయం ఆధారపడిఉన్నది."

"పోతే బిల్లులో భూమి అమ్మకం, మారకం వంటి వాటికి సంబంధించిన ఇతర నిబంధనలు బిల్లు ప్రధానోద్దేశానికి అనుబంధంగా, కాకతాళీయంగా వచ్చినవి మాత్రమే. వీటిలో చాలా భాగం కూడా సుప్రీం కోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పుకు (మద్రాసులోని గానాక్ డంకరీ అండ్ కంపెనీ దావా సందర్భంలో) అనుగుణంగా చట్టాన్ని అమలుజరపడంలో ఏర్పడిన బలవంతపు మారకాలవంటి వాటికిసంబంధించినవే. అంటే 'అమ్మకం' అనేది ఉండదు."

"భూస్థితి వివరాల ప్రకటన ఇచ్చి, ఇచ్చి వీయవలసిన అవసరపు భూమిని రెవెన్యూ డివిజనల్ ఆఫీసరు నిర్ణయించే దాకా భూమి అమ్మకాన్ని ఈ బిల్లులోని 14 వ నిబంధన నిషేధిస్తోంది. నిర్ణయించే తేదివరకూ భూమి కొనుగోలునూ, సంపాదనను (అమ్మకాన్ని కాదు) 15 వ నిబంధన నిషేధిస్తోంది. వీటినిబట్టి, భూస్థితినిర్ణయం జరగడానికి వీలుగా చాలా కొద్దికాల మాత్రమే నిషేధాలను విధిస్తున్నారని తెలుస్తుంది. బిలులోని 14, 15 నిబంధనలలోని పరిమితులు కేవలం తాత్కాలికమైనవి, బిల్లు ప్రధానోద్దేశానికిప్యవసాయాలు".

"ప్రత్యేకంగా ఈ లక్షేరాల పంపకాలకు వెళ్ళకుండా ఇప్పటి భూవసతులకూ, ఇక ముందు సంపాదించే భూస్థితికి ఘనానా ప్రమాణం ఉండాలని నిర్ణయించే పద్ధతిలో కీలు ప్రధానోద్దేశాన్ని సరవేర్చుకోవచ్చు. అటువంటి నిబంధన ఫలితంగా గరిష్ఠ ప్రమాణానికి మించిన భూమిని కొనరాదు. అటువంటి అంశాలను స్పష్టం చెయ్యడానికి బిల్లులో కొన్ని నిబంధనలను చేర్చడం జరిగింది. వీటిని బట్టి బిల్లులోని 14, 15 నిబంధనలు కేవలం బిల్లు ప్రధానోద్దేశానికి అనుబంధమైనవే వని విదితమవుతోంది."

రెవెన్యూ మంత్రి చెప్పిన అభిప్రాయాలతో తాము ఏకీభవిస్తున్నామని సభాపతి శ్రీ కాళేశ్వరరావు అన్నారు. బిల్లును మొదట తెలంగాణా ప్రాంతీయ సంఘం పరిశీలనకు పంపించ నవసరం లేదన్నారు.

సభాపతి తన నిర్ణయం చెప్పిన తరువాత డాక్టరు చెన్నారెడ్డిలేచి తెలంగాణా ప్రాంతీయ సంఘం చేయవలసిన పని లేమిటో ఇంతవరకూ తెలియలేదన్నారు. అసలు తెలంగాణా ప్రాంతీయ సంఘం పరిశీలన దగినవి అంటూ ఏమీ లేనే లేవేమోననిపిస్తోందన్నారు.

ఇటువంటి అంశాలపై సభాపతి నిర్ణయం పై అప్పీలు చెయ్యాలంటే తాను ఏమి చెయ్యాలో చెప్పవలసినదిగా సభాపతిని డాక్టరు చెన్నారెడ్డి అభ్యర్థించారు. ఇటువంటి అంశాలపై గవర్నరుకు అప్పీలు చేసే అవకాశం ఉన్నదని కూడా శ్రీ చెన్నారెడ్డి అన్నారు. ఈ అంశాన్ని పరిశీలించి తగు సూచనలు ఇవ్వవలసినదిగా సభాపతిని కోరారు.

దానిమీదట సభాపతి శ్రీ కాళేశ్వరరావు ఇట్లాఅన్నారు. సభాపతి నిర్ణయంపై అప్పీలుచేసే అవకాశంలేదు. ఆ నిర్ణయమే తిది నిర్ణయం. నా అధికారాలను గాని హక్కులను గాని గవర్నరుకు దఖలు చెయ్యడానికి నేను సిద్ధంగా లేను. ఈ వ్యవహారంలో నేను నిస్సహాయుణ్ణి అని గవర్నరుకు చెప్పడానికి నేను సిద్ధంగాలేను."

అధికాహారోత్పత్తికి అధిక సహాయంకావాలి

ఇవాళ్టి ఈ బిల్లుపై శాసనసభలో జరిగిన చర్చలో పంటలు ఇంకా ఎక్కువగా పండాలంటే భూస్థితి ప్రమాణం నిర్ణయం అందుకు తోడ్పడదనీ, రైతులకు ఇంకా ఎక్కువగా సహాయం ఇవ్వాలనీ కాంగ్రెసు పక్ష సభ్యులు వాదించారు. ఈ బిలువల సమాజ న్యాయంగానీ, అధికాహారోత్పత్తిగానీ సమకూరదని ప్రతిపక్ష సభ్యులు అన్నారు.

ఈ బిలుపై ఇది రెండవరోజు సాధారణ చర్చ. ఇవాళ్టి చర్చను శ్రీ ఆర్. ఎల్. ఎన్. దొర ప్రారంభించారు. తన భూభూములకు సంబంధించిన అంశమూ ఆస్తి విభజనకు సంబంధించిన అంశమూ రాజ్యాంగానికి విరుద్ధంగా ఉన్నవన్నారు. భూస్థితి గరిష్ఠ ప్రమాణం నిర్ణయించడం తనకు ఇష్టమేనంటూ ఇతర ఆస్తులపై ఆదాయానికి కూడా గరిష్ఠ ప్రమాణాన్ని నిర్ణయించకపోతే ప్రజలలో ఆందోళన బయలుదేరే ప్రమాదం ఉన్నదన్నారు. కొంతమందిపట్ల పాక్షిక దృష్టితో వ్యవహరిస్తున్నారనే ఆరోపణకు అవకాశం లేకుండా వేతనాల వారికీ, పారిశ్రామికులకూ కూడా వర్తించేటు అన్నిరకాల ఆదాయానికి గరిష్ఠ ప్రమాణం నిర్ణయించే సమగ్రమైన బిలును తీసుకువస్తే బాగుంటుందన్నారు.

నవశకారంభం

నవసమాజ నిర్మాణానికి దోహదమిచ్చేబిల్లు ఇదని శ్రీ కె. వేమారెడ్డి ప్రశంసించారు. అయితే చాలా కిష్ట విషయాలున్నవి కనుక బిలును పరిశీలన సంఘం జాగ్రత్తగా పరిశీలిస్తుందని ఆశిస్తున్నామన్నారు. వ్యవసాయదారులనిది ఈవాడు చాలా బాధకరంగా ఉన్నదంటూ సమాజ వ్యవస్థ స్వరూపాన్ని మార్చాలనే ప్రణాళికల నిర్ణాయక సంఘం హృదయపూర్వకంగా అభిలషిస్తుంటే ఇతర ఆదాయాలకు కూడా పరిమితిని నిర్ణయించడం అవసరమన్నారు. "భూమి దాహం" అని కొందరు చెబుతున్నది తిన్నకు కనిపించడం లేదన్నారు. ఇదొక రాజకీయ నినాదమన్నారు. భూమిపై ఒత్తిడి ఎక్కువగా ఉన్నా, భూమిని ముక్కలూ చెక్కలూ చేస్తే ఉత్పత్తి తగ్గిపోతుందన్న సంగతిని విస్మరించరాదన్నారు. వ్యవసాయదారులూ, వ్యవసాయ కూలీలూ సహకారంతో వ్యవహరించాలంటూ, చేతి నిండా పని చూపించేందుకు చిన్నచిన్న పరిశ్రమలను ఏర్పాటు చెయవలసినదిగా శ్రీ వేమారెడ్డి సూచించారు.

వ్యవసాయాన్ని అంత చులకనగా చూడవద్దని సభ్యులకు శ్రీ బి. వి. రంగారెడ్డి విజ్ఞప్తి చేశారు. రైతులు పండించే పంటలకయితే గిట్టుబాటుధరలు రావడం లేదు కాని, వారికి కావలసిన వాటికి మాత్రం చాలా ఎక్కువ ధర చెల్లించవలసి వస్తోందన్నారు.

బిలులోనిగరిష్ఠపరిమితి చాలా తక్కువగా ఉన్నదని శ్రీ పి. ఎన్. అప్పారావు అన్నారు.

మొత్తం ఆదాయంలో సగం నికరపు ఆదాయంగా నిర్ణయిస్తే బావులకింద సేద్యంచేస్తున్న రాయలసీమలోని రైతులలో చాలామందికి నష్టమని శ్రీ ఆదిభట్ల నారాయణరెడ్డి చెప్పారు.

తెలంగాణాపట్టంలో మూడిరిగా గరిష్ఠాదాయం పరిమితి రు 8,600 అని నిర్ణయించాలటంటూ, తెలంగాణా పట్టం సక్రమంగా అమలు జరగటం లేదన్న మాట నిజమేనని శ్రీ బావిమాల గోపాలకృష్ణయ్య చెప్పారు. భూస్థితి గరిష్ఠ ప్రమాణం నిర్ణయించే బిల్లునైనా తీసుకువచ్చినందుకు రెవెన్యూ మంత్రిని ప్రశంసిస్తున్నామన్నారు. అభిప్రాయాలను చెప్పేవిషయమై ప్రజలు అంతర్జిద్ధమాపిందలేదని రెవెన్యూ మంత్రి అన్న మాటలను ప్రస్తావించి ఈబిల్లు ప్రజలలో ఉత్సాహాన్ని కలిగించలేదని మంత్రి మాటలవల్ల నే విదితమవుతోందన్నారు. సక్రమంగా అమలు జరగడం లేదనే కారణాన తెలంగాణాచట్టాన్ని మార్చరాదనీ, ఇంకా బాగా అమలుజరిగే కట్టుదిట్టాలు చెయ్యాలని శ్రీ గోపాలకృష్ణయ్య చెప్పారు. ఇటువంటి చిన్నచిన్న బిల్లులు తీసుకువస్తే మున్ముందు చిక్కులు ఏర్పడే అవకాశం ఉన్నదంటూ వ్యవసాయఆర్థికవ్యవస్థఅంతిటికీ వర్తించే సమగ్రమైన బిల్లును తీసుకురావలసినదిగా ప్రభుత్వానికి సూచించారు. ధరలపై అదుపు అనేదేమీ లేనిస్థితిలో ధరల ప్రాతిపదిక పై ఆదాయాన్ని నిర్ణయించటం సహేతుకంగా లేదని వివరించారు. కవులుదారు ఆర్థిక స్థితీ, యజమాని ఆర్థిక స్థితీ దృష్టిలో పెట్టకునికవులునునిర్ణయించాలన్నారు. అడవిభంగా భూస్వాములకు ఇతరత్రా వచ్చే ఆదాయాలనుకూడా దృష్టిలో పెట్టకొనివారికి ఇవ్వవలసిన పరిహారం నిర్ణయించాలన్నారు.

కిందటి మూడు సంవత్సరాల సగటు ధరల ప్రాతిపదికపై పంటల ధరలను నిర్ణయించడం న్యాయంకాదని శ్రీ జాగర్లమూడి చంద్రమౌళి అన్నారు. ఇంకా ఇట్లా చెప్పారు: "ఆ రోజులలో ధరలు పెరిగినమాట నిజమే. కానీ, అదంతా తాత్కాలికమే. మాగాణులలో పప్లనూ మెరక భూములలో జొన్నలనూ ప్రాతిపదికగా తీసుకుని పండే పంటను నిర్ణయించాలి. మొత్తం పంటలో సగంకాక నూటికి 40 వంతులు నికరాదాయంగా పరిగణించాలి. ప్రభుత్వం స్వాధీనం చేసుకునే భూములకు మార్కెట్ ధరలో నూటికి రు. 25 కాక కనీసం రు. 75 అయినా పరిహారంగా ఇవ్వాలి."

బిలును శ్రీ పి. సున్నయ్య సమర్థించారు. ఆదాయం ప్రాతిపదికపైగాక ఎకరాల పద్ధతిలో గరిష్ఠ ప్రమాణం నిర్ణయిస్తే బాగుంటుందన్నారు.

బిల్లును శ్రీ బి. రామమూర్తి గట్టిగా సమర్థించారు. గైర్ హాజరు భూస్వాముల పద్ధతిని రద్దుచెయ్యాలనీ తద్వారా గుణంగా వ్యక్తిగత సాగు అంటే ఏమిటో నిర్వచిస్తే భూమిని దున్నేవారికి రక్షణ కలిపించడం సులభమవుతుందనీ అన్నారు.

ఈ బిల్లు శాసనంగా అమలు జరిగితే పంటలు ఎక్కువగా పండుతుందని అనుకోడం కేవలం భ్రమమాత్రమే నన్నారు. శ్రీ కల్లూరు సుబ్బారావు సహకార వ్యవసాయ క్షేత్రాలను ఏర్పాటుచేసి పెద్ద భూస్వాములవద్ద నుంచి స్వాధీనం చేసుకునే భూములలో సహకార పద్ధతిలో సేద్యం జరిగే ఏర్పాటు చెయ్యాలన్నారు.

రాష్ట్రంలోని వ్యవసాయ వ్యవస్థలో సంస్కరణలేమీ ప్రవేశపెట్టనంతవరకూ ఈ బిల్లు చాలా నిరుత్సాహంగా ఉన్నదన్నారు. శ్రీ కె. పున్నయ్య బిల్లును సమర్థించారు.

ప్రణాళిక నిర్ణాయక సంఘం అభిప్రాయాలకు ఈ బిల్లు అనుగుణంగా లేదని శ్రీ కె. వి. ఎస్. ప్రసాద్ అనగా రెవెన్యూమంత్రి కలిపించుకొని బిలును ప్రణాళిక నిర్ణాయక సంఘం పూర్తిగా ఆమోదించిందని చెప్పారు.

ఈ సందర్భంలో ప్రణాళిక నిర్ణాయక సంఘం పంపించిన పత్రికా వార్తలను సభకు అందచేసి తప్ప ఏ పరిస్థితులలో బిలును ఆ సంఘం ఆమోదించిందీ తెలుసుకోడం సాధ్యం కాదన్నారు. శ్రీ ఎస్. వి. కె. ప్రసాద్.

శ్రీయుతులు బీమిట్టి అప్పారావు, బి. శంకరయ్య, అల్లూరి బాపినీడు గారలు కూడా ప్రసంగించారు.

అమలాపురంలో కలరా వ్యాప్తి

అమలాపురం, ఆగస్టు 18: మొన్నటితో అంతిమైన వారంలో కలరా మూలంగా వలసుగు మరణించారు. మొత్తం అసలు 80 మందికి సోకింది. వ్యాధి నిరోధక చర్యలను ఆరోగ్య శాఖాధికారులు తీసుకుంటున్నారు.

తాలూకాలో మొత్తం 80 మందికి తగిలింది. ఈ నెల 1 నుంచి 16 వరకు మరణించిన వారి సంఖ్య 11. (స్వ. వి.)

నగరంలో వర్షం

మద్రాసు, ఆగస్టు 20: నిన్నరాత్రి నగరంలో గాలి, వాన వచ్చింది. రాత్రి 8.30 నుండి ఉదయం 2.30 వరకు 21 మిల్లీ మీటర్ల వాన నమోదు అయింది

విమానదళాధిపతి రాక

మద్రాసు,ఆగస్టు 20: భారతవిమానదళాధిపతి ఎయిర్ మార్షల్ ఎస్. ముఖర్జీ నిన్న ఉదయం ఢిల్లీనుండి ఇక్కడికి వచ్చారు. వారికి నగరంలో త్రిదళాలకు చెందిన ఉన్నతోద్యోగులు స్వాగతం ఇచ్చారు. 23 వరకు శ్రీ ముఖర్జీ నగరంలోని వివిధ సంస్థలను పరిశీలించి 24 వ తేదీన వెళతారు.

ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ నాటక ప్రదర్శనలు

పథకాలకు డబ్బు సమకూర్చేందుకు

హైదరాబాదు, ఆగస్టు 19: ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ అధ్వర్యాన ఇక్కడి మూడు నాటక ప్రదర్శనలు జరిగినవి. తాను సంకల్పించిన పథకాలను అమలు జరిపేందుకు కావలసిన డబ్బు సమకూర్చుకోనేందుకు ఈ నాటకాలను సంగీత నాటక అకాడమీ ఏర్పాటుచేసింది.

మొదటిరోజు కార్యక్రమానికి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు. తెనాలి "ఆంధ్ర ఆర్ట్స్ అసోసియేషన్" "పాండవోద్యోగవిజయాలు" నాటకం ప్రదర్శించారు. మూడవరోజు హుడా ఆ బృందమే 'సయోపాఖ్యానం' నాటకం ప్రదర్శించింది. సోమవారం కార్యక్రమానికి విద్యాశాఖ మంత్రి శ్రీ పట్టాభిరామారావు అధ్యక్షత వహించారు. రెండు నాటకాలలోనూ శ్రీ పీసపాటి నరసింహమూర్తి "కృష్ణ" పాత్రను ప్రశంసనీయంగా నటించారు. వయస్సు మళ్ళినా నటనా సామర్థ్యం తగ్గలేదని "అర్జున" పాత్రధారి శ్రీ పులిపాటి వెంకటేశ్వర్లు నిరూపించారు. ధర్మరాజుగా శ్రీ అద్దంకి శ్రీరామమూర్తి, 'కర్ణ'గా శ్రీ మల్లాది సూర్యనారాయణ 'దుర్యోధన'గా శ్రీ పి. శేషగిరిరావు ప్రశంసనీయంగా నటించారు. శ్రీమతి సత్యవతి, శ్రీయుతులు మైనేపల్లి శ్రీరామమూర్తి, పి.వి.జి. కృష్ణమూర్తి, తంగిరాల శ్రీరామమూర్తి, పి. వెంకటస్వామిశాయుడు, ఎ. ఎస్. ఆర్. ఆంజనేయులు, బి. జానకిరామయ్య గారలుకూడా ఈ నాటకాలలో నటించారు. శ్రీయుతులు వి. వెంకటేశ్వర్లు, వై. శ్రీహరిరావు గారలు సంగీత వాద్యాలు వాయించారు. ఆకుల జానకీనారాయణరావు, కె. సుబ్బారావుగారలు వేషధారణలో సహాయపడ్డారు.

రెండవరోజు కార్యక్రమానికి ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డి అధ్యక్షత వహించారు. ఆచార్య ఆత్రేయ రచించిన "ధియం" నాటికను శ్రీ జి. రాజారావుఅధ్వర్యాన ప్రదర్శించారు. శ్రీ రాజారావు ప్రశంసనీయంగా నటించారు. శ్రీయుతులు అంకరాజు శంకరరావు, శ్రీపాదపట్టాభి, కె. సత్యనారాయణ, వి. నాగేంద్రబాబు, వై. సత్యనారాయణరావు, వై. వెంకటరావు, ఎ. ఎస్. ప్రసాద్, జి. సీతారామయ్య, పి. ఎస్. భాస్కరరావు, వై. ఎస్. నారాయణరావుగారలూ, శ్రీమతులు శాంతాదేవి, లక్ష్మీగారలు కూడా ఈ నాటికలో నటించారు.

భవన నిర్మాణానికి తెలుగు చిత్రప్రదర్శనం

మద్రాసు, ఆగస్టు 20: చెన్నపురి ఆంధ్రమహాసభ భవన నిర్మాణ నిధి కోసం 24 వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు చిత్రా టాకీసులో అంజలీ పిక్చర్సువారి 'సువర్ణ సుందరి' తెలుగు చిత్రమును ప్రదర్శిస్తారు. హాలును చిత్రా టాకీసు, చిత్రీమును అంజలీ పిక్చర్సు ఉచితంగా ఇస్తున్నారు.

తిరుచూరుజిల్లాలో సంఘర్షణ

గాయపడిన 9 మందిలో ఒకని మృతి

తిరుచూరు, ఆగస్టు 19: కోరటిలో ఆదివారంనాడు జరిగిన ఒక సంఘర్షణలో మోపిన గాయాలు తగిలిన ఒక వ్యక్తి ఇవ్వాళ ఇక్కడి ఆస్పత్రిలో చనిపోయాడు.

ఆ సంఘర్షణలో మొత్తం 9 మంది గాయపడారు. వారిలో 6 గురు కాంగ్రెసు, ప్రజాసోషలిస్టుపక్షాలకు చెందినవారు. ఒక బహిరంగసభ జరిగిన తరువాత ఈ సంఘర్షణ జరిగింది. గాయపడిన వారిని ఇక్కడా, చలకుడిలో గల ఆస్పత్రులలో చేర్చారు. పోలీసులు 6 గురిని కస్టడీలోకి తీసుకొన్నారు.

తిరుచూరు జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కర్కర్ నీలకంటన్ సంబూద్రిపాడ్ ఈ సంఘర్షణగురించీ, ఇట్లాగే ఈ జిల్లాలో జరిగిన ఇతర సంఘటనల గురించీ ప్రధానమంత్రికీ, కాంగ్రెస్ అధ్యక్షునికీ టెలిగ్రాములు పంపినట్లు తెలిసింది.

బెయిరూట్‌కు భారత సైనికోద్యోగులు

మరో ఆరుగురి ప్రయాణం

న్యూఢిల్లీ, ఆగస్టు 19: మరో ఆరుగురు భారత సైనికోద్యోగులు-నలుగురు సైన్యానికి,ఇద్దరు విమానబలానికి చెందినవారు-ఈ రాత్రి బెయిరూట్‌కు విమానంలో బయలుదేరి వెళ్లారు.

రాజపుటానా రైఫిల్స్ దళానికి చెందిన లెఫ్టినెంట్ కర్నల్ హోషియార్ ఈజట్టుకు నాయకుడు. ఇందులో మేజర్ నెటూర్, సి. ఎన్. కరియప్ప, మేజర్ బి. ఎస్. నిజార్, స్క్వాడ్రన్ నాయకులు జేవిడ్, ఒలిరాయ్ ఉన్నారు.

బ్రిటిష్ పత్రికల ప్రచారం

(1 వ పేజీ తరువాయి)

యథేచ్ఛగా ఈ డబ్బు వాడుకోనే వీలు లేక పోలేదు. ఎప్పుడుబడితే అప్పుడు తన డబ్బు పూర్తిగా వినియోగించుకొనే సర్వాధికారం భారతదేశానికి ఉంది" అని వీరు అన్నారు.

భారతదేశానికి బ్రిటన్ 7½ కోట్ల పౌనులు ఋణం మిచ్చినా, లేదా స్టర్లింగ్ నిల్వలలో 7½ కోట్లు వాడుకోనిచ్చినా ఫలితం ఒకటే. అయితే బ్రిటన్ ఈ డబ్బును ఋణరూపంలో యిస్తే ఒక లాభం ఉంది. తిరిమ్మా దేశాలుకూడా, ఈ విధంగా భారతదేశానికి ఋణ మివ్వడానికి ముందుకు రావచ్చు.

భారతదేశానికి 10 కోట్ల పౌనుల దాకా బ్రిటన్ ఋణ మివ్వదలచిందని న్యూస్ క్రానికిల్ పత్రికలో వెలువడ్డ వార్తపై బ్యాంకింగ్ వర్గాలవారుకూడా వ్యాఖ్యానించారు. ఇంత మొత్తం ఇవ్వడంగాని, ఇప్పుడిప్పుడే ఇవ్వడంగాని జరుగక పోవచ్చని వీరి అభిప్రాయం.

వచ్చే సోమవారంనాడు వాషింగ్టన్‌లో ప్రపంచబ్యాంకు అధ్వర్యాన భారతదేశానికి సహాయంచేసే విషయం చర్చించడానికి బ్రిటన్, అమెరికా జపాన్ పశ్చిమజర్మనీ ప్రతినిధులు సమావేశం కాబోతుండగా లండన్‌లో పడిన ఇప్పుడే బ్రిటన్ సహాయమివ్వడం జరగదనీ,తిరిమ్మాదేశాలుకూడా భారతదేశానికి ఏదోకొంత సహాయంచేసేట్లు ప్రోత్సహించేందుకు, వాషింగ్టన్ సమావేశంలో బ్రిటన్ ఈ ఋణ సహాయాన్ని ఇవ్వజూపుతుందని, వీరు అభిప్రాయపడుతున్నారు.

ఆరికంగా భారతదేశపు ఇబ్బందు లేమిటో గమనిస్తూ, ఏవిధంగా సహాయం చేయాలనే విషయమై బ్రిటన్ జాగ్రత్తగా పరిశీలిస్తోందని ఖజానాశాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు.

ప్రభుత్వ వైఖరి ఇదేనని, ప్రస్తుతం ఈ వైఖరిలో మార్పేమీ లేదనీ అధికార ప్రకటనలవల్ల తెలుసుకోవచ్చని కూడా ఈయన అన్నారు.

భారతదేశానికి బ్రిటన్ ఋణ సహాయంచేయ నిశ్చయించిందని నిన్న రెండు లండన్ వార్తాపత్రికలలో వెలువడ్డ వార్తపై, ఇంతకుమించి ఈయన ఏమీ చెప్పలేదు.

అనధికారులు చెప్పేదాన్నిబట్టి 7½ నుంచి 10 కోట్ల పౌనులదాకా బ్రిటన్ ఋణమివ్వనున్నట్లు తెలుస్తోంది.

భారతదేశపు విదేశీ ద్రవ్యం నిల్వలు

రు 4 కోట్లకు పైగా పెరుగుదల

బొంబాయి, ఆగస్టు 19: ఆగస్టు 15వ తేదీతో అంతమైన వారంలో, భారతదేశపు విదేశీ ద్రవ్యం నిల్వలు రు 4 కోట్లకుపైగా పెరిగాయి.

ఈ ఆర్థిక సంవత్సరంలో ఈ నిల్వలు ఈ విధంగా పెరగడం ఇది రెండవ సారి.

ఆ వారంలో, విదేశీలలో ఉన్న మన నిల్వలు రు 104508000 నుంచి రు 148564000 కు పెరిగాయని, విదేశీ ఋణపత్రాల విలువ రు 1796756000 వద్ద నిలబడి ఉందని ఈ రెండు కలుపుకొని మొత్తం రు 1945320000 విదేశీ ద్రవ్యం మనకు నిల్వ ఉందని రిజర్వు బ్యాంకు ప్రకటించింది.

దుర్గాపూర్ ఉక్కు ఫ్యాక్టరీకోసం ఆరంభించిన భారత ప్రభుత్వం ఖర్చు పెట్టిన మొత్తాన్ని, బ్రిటిష్ బ్యాంకులు తిరిగి ఇచ్చివేయడంవల్ల, మన విదేశీ ద్రవ్యం నిల్వలు పెరిగాయని, ఆర్థిక వ్యవహారవేత్తలు చెబుతున్నారు.

ప్రభుత్వద్రవ్యం అక్రమ వినియోగం

కొందరురష్యన్‌అధికార్లకు కఠినశిక్ష

లండన్, ఆగస్టు 18: సోవియట్ ఆర్థిక వ్యవహారాలు నిర్వహించే కొందరు ఉద్యోగులు, ప్రభుత్వ ద్రవ్యాన్ని అక్రమంగా వినియోగించినందుకు వారిని తీవ్రంగా శిక్షించడం జరిగిందని మాస్కో రేడియో ఇవాళ ప్రకటించింది.

కజగస్తాన్‌లోనూ, ఇంకా కొన్ని చోట్ల ప్రాంతీయ ఆర్థిక సంఘాలలో డబ్బు అవకతవకగా ఖర్చు జరావడంలో, ఈ అధికారులకు సంబంధం ఉన్నదని, వీరి తప్పును సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కేంద్రం సంఘం విచారించిందనీ జాతీయ ఆర్థిక వ్యవస్థలో కీలకమైన వాటి అభివృద్ధికి వినియోగించవలసిన డబ్బును ఇతరత్రా ఖర్చుపెట్టినందుకు వీరిని కఠినంగా శిక్షించడమైందని మాస్కో రేడియో తెలిపింది.

కజగస్తాన్ ప్రాంతం ఉద్యోగులు, ఒక పర్కస్, ఒక థియేటర్, రెండు ఈత కొలనులు నిర్మించడానికి కోట్ల కొలదీ రూబుల్స్ ఖర్చుపెట్టారనీ, ఆర్థిక మండలి ఉద్యోగులకు బోనస్‌లు ఇచ్చారనీ క్రితంవారం ప్రావ్దా పత్రిక కూడా వ్రాసింది.

క్రిస్మస్ దీవుల్లో అణ్వస్త్ర పరీక్షలు

36 వేలచ. మైళ్లు ప్రమాదకర ప్రాంతంగా ప్రకటన

లండన్, ఆగస్టు 19: బ్రిటిష్ ప్రభుత్వం తిరిగి పసిఫిక్ సముద్రంలో నిక్రిస్మస్ దీవుల్లో అణ్వస్త్ర పరీక్షలను కొనసాగించడానికి నిశ్చయించుకుంది. బ్రిటిష్ నౌకాశాఖవారు నేడు ఈ దీవుల చుటూ 86000 చదరపు మైళ్ళ ప్రాంతాన్ని ప్రమాదకర ప్రాంతంగా ప్రకటించారు. రేపటి నుంచి ఎవ్వరూ ఈ పరిధిలోపల ప్రవేశించకూడదు.

సైప్రస్‌కు బిటన్ పథకం: గ్రీక్ నిరాకరణ

ఏథెన్స్, ఆగస్టు 19: సైప్రస్ సమస్యా పరిష్కారానికి బ్రిటన్ సూచించిన భాగస్వామ్య పథకాన్ని తాము ఆమోదించేది లేదని బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్‌కు గ్రీక్ ప్రధాన మంత్రి కారమాన్‌లిస్ తెలియజేశారు.

కాగితాలు నిర్మించే యంత్రాల సృష్టి

ప్రతిపాదనలను గూర్చి ప్రభుత్వం ఆలోచన

కేరళముఖ్యమంత్రి 'అంతర్యుద్ధ'ప్రసంగం

రాజ్యసభలో ప్రశ్నలకు శ్రీ పంత్ ప్రత్యుత్తరాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 19: రాజ్యసభలో నేడు కేరళలో శాంతిభద్రతల సమస్య గురించి ప్రశ్నలు వచ్చాయి.

దేశీయాంగమంత్రి శ్రీ పంత్ సమాధానమిస్తూ, కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ 'అంతర్యుద్ధం' గురించి చేసిన ప్రసంగం తాలూకు అధికారిక ప్రతి తమకు అందలేదన్నారు. ఈ విషయమై ప్రధానమంత్రికీ, ముఖ్యమంత్రికీ ఉత్తరప్రత్యుత్తరాలు జరిగినప్పటికీ ఆ ప్రసంగంపై భారతప్రభుత్వం తర్వ ఏమీ తీసుకోలేదన్నారు. కేరళలో దరిమిలా జరిగిన సంఘటనలకు ఆ ప్రసంగానికీ ఏమైనా సంబంధం వున్నదా లేదా అనేది వారి వారి అభిప్రాయాలనుబట్టి వుంటుందన్నారు.

కేరళ ముఖ్యమంత్రి ఆ ప్రసంగం చేసినదరిమిలానూ ఈసభ సభ్యురాలొకామెను కేరళలో కొట్టారన్నది నిజమా అని ఒకరు అడిగగా తమకు అనేక ఫిర్యాదులు, టెలిగ్రాములు వస్తున్నవనీ, వాటన్నిటిలో వున్న అంశాలు జ్ఞాపకం లేవనీ శ్రీ పంత్ అన్నారు. శ్రీ నెహ్రూ శ్రీ నంబూద్రిపాద్‌ల ఉత్తరప్రత్యుత్తరాలగురించి వచ్చిన ఇంకో ప్రశ్నకు ప్రత్యుత్తరమిస్తూ, అటువంటి ప్రముఖులు ఉత్తరప్రత్యుత్తరాలు జ్ఞాపకంకొస్తున్నారంటే ఏదో విశేషం వున్నదనే తాము తలుస్తామన్నారు.

కేరళలో పరిస్థితిగురించి ఈ వారం రాజ్యసభలో చర్చ జరగవచ్చునని అనుకొంటున్నారు.

న్యూఢిల్లీ, ఆగస్టు 19: రాజ్యసభలో కేరళ శాంతిభద్రతల సమస్యగురించి ప్రశ్నలు వచ్చాయి. ఈ సమస్యపై ప్రధానమంత్రికీ, ముఖ్యమంత్రికీ ఉత్తరప్రత

నీటిపారుదల సౌకర్యాల సంపూర్ణ వినియోగం

సమాజ వికాస కేంద్రసంఘంలో నెహ్రూ సలహా

న్యూఢిల్లీ, ఆగస్టు 18: కొత్త పాత నీటిపారుదల సౌకర్యాలను పూర్తిగా వినియోగించుకోవడం చాల అవసరం అని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ సమాజ వికాసాభివృద్ధి కేంద్ర సంఘ సమావేశానికి అధ్యక్షత వహించి చెప్పారు.

క్షేత్రపాజక్టులనిర్మాణమును పూర్తి చేయటంతోపాటు పాతవానిని మరమ్మతుచేసి సక్రమంగా నిర్వహించినగాని లాభించే విస్తీర్ణంగా ఎక్కువ గాదని ఆయన అన్నారు. విస్తరణ కార్యక్రమంక్రిన్నవున్న దానినిసంఘటిత పర్చుకోవటం ప్రధానం అనికూడా చెప్పారు.

చిన్న నీటివనరులుగూర్చి చెపుతూ అభివృద్ధిఖండాలలో పాత చెరువులను, బావులను పునరుద్ధరించేటట్లు ప్రజలను, గ్రామపంచాయతీలను సమాజవికాస కార్యక్రమం క్రింద ప్రోత్సహించాలని శ్రీ నెహ్రూ కోరారు.

రబీ పంటల వృద్ధికి ఉద్యమం

రానున్న రబీ పంటల తరుణంలో వ్యవసాయోత్పత్తిని అధికంచేయటానికి తియారైన రాష్ట్రప్రణాళికలను ఆహార, వ్యవసాయమంత్రివరం ఇవ్వాళ చర్చించారు.

పంజాబ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, ఢిల్లీ, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, మైసూరు, బొంబాయిరాష్ట్రాలు, కేంద్రపాలితప్రాంతం ఢిల్లీనుండి అభివృద్ధి కమిషనరు, వ్యవసాయశాఖ డైరెక్టర్లు, చర్చలలో పాల్గొన్నారు.

ఆహారమంత్రి శ్రీ ఎ. పి. జైన్ మాట్లాడుతూ ఈ ఉద్యమాన్ని ధైర్యంగానూ, స్థిరసంకల్పంతోనూ నిర్వహించటం అవసరం అని చెప్పారు.

ఈ ఉద్యమం ప్రధానమైన రాబీ పంటలు పండేరాష్ట్రాలకు పరిమితమై వుంటుందనీ, వారికి పశ్చాత్తలంలో మంచి నిత్తిశాలు, ఎరువులు, క్రిమి సంహారక మందులు సరఫరా చేయటం ఈ ఉద్యమంయొక్క ప్రధానవుద్దేశ్యం అని ఆహారమంత్రి అన్నారు.

నాగార్జున సాగరంకు కేటాయింపు

నాగార్జున సాగర్ ప్రాజక్టుకు ద్వితీయ ప్రణాళికాకాలానికి కొంత గరిష్ట మొత్తం నిర్ణయించి వున్నందునూ, ప్రస్తుతం పనికాళంబటి పరమాన సంవత్సరానికి ఈ ప్రాజక్టుకు రు 7 కోట్లు కేటాయించారని ఇవ్వాళ రాజ్యసభలో శ్రీ వి. ప్రసాదరావుకు కేంద్ర, నీటిపారుదల విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ హాఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం చెప్పారు.

ఇటీవల నాగార్జున సాగర్ ప్రాజక్టు మండలి అదనపు సహాయం కోరారని కూడా మంత్రి తెలియజేశారు. అయితే ఎంతకోరింది చెప్పకుండా పదికోట్ల ఖర్చుకు నిర్మాణ కార్యక్రమాన్ని ప్రాజక్టుమండలి సూచించినట్లు చెప్పారు.

ప్రభుత్వ పద్దుల విచారణ సంఘం

హైదరాబాదు, ఆగస్టు 20:— ప్రభుత్వ పద్దుల విచారణ సంఘం అధ్యక్షుడుగా శాసనసభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి. సుందరయ్యను సభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు నియమించారు. మిగతా సభ్యులు శ్రీయుతులు తిరిమెల రామచంద్రారెడ్డి, పి. వి. రాజేశ్వరరావు, షాజహాన్ బీగం, కె. జనార్దన రెడ్డి, పాలా వెంకట సుబ్బయ్య, కె. విజయభాస్కర రెడ్డి, గాదిరాజు జగన్నాథరాజు, డాక్టరు ఎమ్. ఎస్. లక్ష్మీనరసయ్య, ఎ. ఎస్. నారాయణ, మంతెన వెంకట్రాజు, పి. సుదర్శనం, ఎస్. వి. కె. ప్రసాద్, భాట్టం శ్రీరామమూర్తి, ఎస్. రంగనాథ ముదలియార్, డాక్టరు సుర్రి చెన్నారెడ్డి, తిమ్మనేని బాపారావు, పి. రాజగోపాలనాయుడు గారలు.

అంచనాలసంఘం

అంచనాలసంఘం అధ్యక్షుడుగా శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిని సభాపతి నియమించారు. ఎన్నికైన మిగతా సభ్యులు:— శ్రీయుతులు వంగల్లు కోదండరామిరెడ్డి, టి. వి. రాఘవులు, కోటగిరి సీతారామస్వామి, జాంగ్లమూడి చంద్రమౌళి, జె. వి. ముత్యాలరావు, బి. వి. గురుమూర్తి, పందా నారాయణప్ప, కె. ఎల్. నరసింహారావు, పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, పుత్సల పట్టాభిరామయ్య, బి. వి. లాల గోపాలకృష్ణయ్య, పి. నరసింగరావు, బి. రత్నసభాపతి, మీరాషుక్రుల్లా బేగ్, మేకా రంగయ్యప్పారావు, కె. సుదర్శనరావు, కె. అచ్యుతరెడ్డి, గారలు.

భీమవరం మార్కెట్

భీమవరం, ఆగస్టు 14: ఈవారంలో కిందటివారంనుంచి ఉప్పుడుబియ్యానికి డిమాండు హెచ్చింది. కొండవరపంట వల్లార్థులు మార్కెట్‌లో మంచిధర వస్తున్నది. రవాణా పరిస్థితి కొంతమేరకు మెరుగైంది. ప్రస్తుతం ధరలిలా వున్నాయి.

అప్పర్లు	రు 24-50	రు 39-00
కృ. కా.	26-00	41-00
మ. కృ. కా.	26-50	42-00
బం. తీ.	—	45-00
గరికలు	—	39-00
ఉప్పుడు బియ్యం	—	రు 87-00

అబ్బాస్ ఉద్యమం అంతరించినట్లే

లోక్‌సభలో విదేశాంగ ఉపమంత్రి భాషణ

న్యూఢిల్లీ, ఆగస్టు 19: యు. దివిరమణ పరిహారమునుదాటి కాశ్మీర్‌లో ప్రవేశించటానికి చౌదరి గులాం అబ్బాస్ అతనిఅనుచరులు ఆరంభించిన ఉద్యమం నాయకులు అరెస్టుచేయబడినారు కనుక అంతరించిపోయినదని విదేశాంగఉపమంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ ఇవ్వాళ లోక్‌సభలో ఒక ప్రశ్నకు ప్రత్యుత్తరమిచ్చారు.

పరిహారమును వాస్తవంగా అతిక్రమించినవారు పదిమంది అనీ, వారిని అరెస్టు చేయటమైందనీ, జమ్మూ కాశ్మీర్ ప్రభుత్వం వారిపై తీసుకోవలసిన దర్యాప్తును కొనసాగిస్తోందనీ ఆమె తెలియచేశారు.

ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ అనుబంధ ప్రశ్నలకు ప్రత్యుత్తరమిస్తూ ఇటా అన్నారు: ఈ ఉద్యమాన్ని ఎవరు ప్రారంభింపచేశారు. పాకిస్తాన్ ప్రభుత్వం చేయికూడా దీనివెనక వున్నదా-ఇటువంటి ప్రశ్నలకు జవాబులు నేనుగాని మనలో ఇంకెవరుగాని ఎట్లా ఇవ్వగలం? అయితే అక్కడ నాయకులుగా వున్నవారే చేసిన కొన్ని ప్రకటనలు గమనార్హాలు, ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వ అధ్యక్షుని హోదాతో సర్దార్ ఇబ్రాహీం అనే ఆయన వున్నారు. ఆయన ఈ ఉద్యమం రాజకీయ బూటకమన్నారు. అసలు ఇది తమకే వ్యతిరేకంగా ప్రారంభించినట్టిదనీ, భారతదేశానికి వ్యతిరేకంగా కాదనికూడా ఆయన అన్నారు.

ఇక పాకిస్తాన్ ప్రధానమంత్రి శ్రీ ఫిరోజ్ ఖాన్‌నూన్ ఈ ఉద్యమం గురించి పాకిస్తాన్ పత్రికలు ప్రచురించిన వార్తలు చాలా ఆతిశయోక్తులతో కూడుకొని వున్నవన్నారు. పేలాది జనం కాశ్మీర్‌లోకి వెడుతున్నారన్న వార్త గోరంతను కొండంతగా చూపినట్టిదన్నారు.

అమెరికాలో ఆర్థిక మాంద్యం

ఎగుమతులు దెబ్బతిన డానికి కారణమైనదట

న్యూఢిల్లీ, ఆగస్టు 18: అమెరికాలో ఆర్థిక మాంద్యంమూలంగా ఎగుమతుల వల్ల భారతదేశానికి లభించే ఆదాయం తగ్గిపోయినదని శ్రీమతి పార్వతీ కృష్ణన్ ప్రశ్నకు సమాధానంగా ఆర్థికశాఖ సహాయ మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ ఈ వేళ లోక్‌సభలో చెప్పారు. 1957 లో జనవరినుంచి మేవరకు లభించిన ఆదాయం కన్న 1958 లో అదేకాలంలో ఆదాయం 28 కోట్ల రూపాయలు తక్కువ. డాలర్ కరెన్సీ ప్రాంతానికి ఎగుమతి చేసిన సరకులవల్ల రాబడి 2,50,00,000 రూపాయల మేరకు, ఇతర ప్రాంతాలకు ఎగుమతిచేసిన సరకులవల్ల ఆదాయం 25,50,00,000 రూపాయల మేరకు తగ్గడం జరిగినది. బ్రిటన్‌లో తేయాకు అత్యధికంగా నిలువచేయడం ఆదాయం తగ్గడానికి కారణమైన పరిస్థితులలో ఒకటి. విదేశాలలో మాంద్యంమూలంగా మంగనీసు ఖనిజము, మిరియాలు మున్నగు సరకుల ఎగుమతి దెబ్బతిన్నది.

విదేశీద్రవ్యం కొరతసమస్య పరిష్కరించే ప్రయత్నంలో ఎగుమతులు పెంపొందించడానికి చేయవలసినదంతా చేస్తున్నట్లుకూడా శ్రీ భగత్ చెప్పారు.

ఉమ్మడి స్థలాలలో అక్రమ ఆక్రమణలు

తొలగింపు ప్రతిపాదనపై రాజ్యసభ చర్చ

న్యూఢిల్లీ, ఆగస్టు 18: రాజ్యసభ ఇవ్వాళ ఉమ్మడి స్థలాలలో అక్రమ ఆక్రమణల తొలగింపు ప్రతిపాదనపై చర్చ జరిగింది. అట్లా తొలగింప ఖర్చు వాటికి చేరే చోటు చూపించాలని కొందరు సభ్యులు అన్నారు.

అక్రమ ఆక్రమణలవల్ల ఈ స్థలాల సద్వినియోగానికి ఆటంకం వున్నదనీ కనక ఈ ప్రతిపాదనను ఆమోదించటం అవసరమనీ ప్రతిపాదనను చర్చకు పెడుతూ ఇళ్లశాఖ ఉపమంత్రి శ్రీ ఎ. కె. చాందా అన్నారు. ఢిల్లీలో పయ్యి భవనాలు, 817 ఎకరాల భూమి అక్రమణలోవున్న వన్నారు. వీరినుంచి పనులు చేయవలసిన పన్ను పరిహారం 142 లక్షల రూపాయలు అయిందన్నారు.

భారత నౌకాదళ పతాకనౌక

హాంగ్ (ఉత్తర వియత్నాం), ఆగస్టు 19: భారత నౌకాదళ పతాకనౌక ఐ. ఎన్. ఎస్. మైసూరు నిన్న మధ్యాహ్నం ఇక్కడికి వచ్చింది. అధికారులు ప్రజలు సద్భావ సూచనగా వచ్చిన ఈ నౌకకు సంబరంతో స్వాగతమిచ్చారు.



స్వాతంత్ర్య దినోత్సవంనాడు ఫతే మైదానం (హైదరాబాదు)లో జరిగిన బహిరంగసభలో శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రసంగించారు.



స్వాతంత్ర్య దినోత్సవంనాడు హైదరాబాదులో పోలీసుల అభివందన విన్యాసాన్ని చూస్తున్న ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి.



రాష్ట్రపతి డాక్టరు రాజేంద్రప్రసాద్ తెంగుబూగనుంచి బొంబాయికి పోతున్నప్పుడు గుంతకల్లు స్టేషన్‌లో స్వాగతం.

అరబ్ రాజ్యాలలో విదేశీ సైన్యాలు

భారతప్రతినిధి ఖండన

సమితి, ఆగస్టు 18: లెబనాన్, జోర్డాన్‌లనుంచి అమెరికా బ్రిటన్‌ల సైన్యాలను ముందు ఉపసంహరించాలని, ఆ సైన్యాలను ఉపసంహరిస్తూ, వాటిస్థానే కొత్తరకం సైన్యాలనుపంపించడానికి ఎటువంటి ప్రయత్నాన్ని చెయ్యరాదని, అటువంటి ప్రయత్నాలు చేసినందున పరిస్థితులు మరింత అధ్వాన్నం కాగలవని భారతప్రతినిధి శ్రీ ఆర్థర్ లాల్, నేడు సమితిలో పశ్చిమ ఆసియా వ్యవహారాల చర్చలో మాట్లాడుతూ హెచ్చరించారు.

"పశ్చిమ ఆసియాకు సమితి సైన్యాలని, మరొకరకం సైన్యాలని పేరుపెట్టి విదేశీసైన్యాలను ఎక్కించేందుకు వీలు లేదు. అరబ్ రాజ్యాలలో ప్రజ్వరిలు జాతీయవాదాన్ని నొక్కివెయ్యడానికి సమితి ఎలిబిగా ఒడిగట్టడానికి వీలు లేదు." అన్నారు.

అరబ్ రాజ్యాలలో ఒక రకమైన ప్రభుత్వాన్ని బలపరచి, ఇంకొకరకమైన ప్రభుత్వాన్ని కూలదోయడానికి ఏ ఒక్కరికి అధికారం లేదని గూడా శ్రీ ఆర్థర్ లాల్ విశదంచేశారు. సమితిగాని, మరి యెవ్వరుగాని, అరబ్ రాజ్యాల అంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకోవడం తగదని, ఆ రాజ్యాలలో పోలీసు అధికారాలను సమితి వహించగల అధికారాన్ని సమితి ధర్మప్రణాళిక గుర్తించడంలేదని, ఇక ఈ రాజ్యాలు తమంతటతాము బహిరంగా స్వతంత్రంగా వుంటున్నాయా, లేకపోతే, ఒకదానితో ఒకటి కలిసి కొత్తరకమైన సంబంధాలను ఏర్పాటు చేసుకుంటున్నాయా అన్న విషయాలు ఆ రాజ్యాలకు సంబంధించిన విషయాలేగాని, అందులో సమితి ప్రమేయంగాని, మరి ఇంకొకరి ప్రమేయంగాని అవసరమని శ్రీలాల్ స్పష్టంగా ప్రకటించారు.

శ్రీ ఆర్థర్ లాల్ "అరబ్ జాతీయవాదాన్ని" చైతన్యవంతమైన మహాశక్తిగా పర్యవసించారు. అజాతీయవాదాన్ని సామ్రాజ్యవాదం అనడం అసంగతం అనీ, ఆ రెండింటికి అసలు ఎక్కడా పొలికే లేదని గూడా ఆయన అన్నారు. ఇరాక్‌లో విప్లవాన్ని గూర్చి మాట్లాడుతూ, ఆ విప్లవం జయప్రదం కావడంవల్ల, పశ్చిమఆసియాలో పరిస్థితులు కొంతవరకు కుదుటపడే వీలు ఏర్పడిందన్నారు. దురాక్రమణం ఏమిటో నిర్వచించడానికి పది సంవత్సరాలు ఆలోచనలు చేసి చేసి, తగిన నిర్వచనాన్ని వ్యాకరించడానికి అసమర్థులైన పెద్దలు, ఇవ్వాళ్ళ, ఈ రాజ్యాలలో "పరోక్ష దురాక్రమణాన్ని గూర్చి" చర్చించాలని కోరడం అపసవ్యంగా వున్నదని, పశ్చిమ ఆసియాలో ఈ పరోక్ష దురాక్రమణం అసలు సమస్య కాదని, అసలు సమస్య లెబనాన్‌నుంచి అమెరికా సైన్యాలను, జోర్డాన్‌నుంచి బ్రిటన్ సైన్యాలను బయటికి పంపిందడాన్ని గురించిందని, కాబట్టి సమితి చిల్లర విషయాలను వదిలిపెట్టి, ఈ అసలు సమస్యను పరిష్కరించడానికి పూనుకోవాలని శ్రీ లాల్ కోరారు.

జాతీయవాదం ఆధారం ఏర్పడ్డ రాజ్యాలే, ఇప్పుడు అరబ్ జాతీయవాదాన్ని కొనసాగిస్తున్నట్లు శ్రీ లాల్ సమితికి తెలియజేశారు. ఇప్పుడు అరబ్ జాతీయవాదాన్ని విమర్శిస్తున్నవారు, తమదృష్టినికొంత వెనక్కు పంపించి, తమరాజ్యాలుఏర్పడ్డప్పుడు రక్తపాతాలు జరిగాయో లేదో, దౌర్జన్యాలు కొనసాగాయో లేదో విచారించుకోవడం మంచిదని గూడా సలహా ఇచ్చారు. ఇప్పుడు పశ్చిమ ఆసియా జాతీయవాదం ప్రజ్వరిలుతూ వుండగా దానిని అణచడానికి అక్కడికి సైన్యాలను పంపి, ఆ పంపకాన్ని సమర్థిస్తూ చేస్తున్న వాదాలను భారతదేశం అంగీకరించలేకుండా వుంది. పశ్చిమ ఆసియాలో విదేశీ సైన్యాల ఉనికి సమర్థిస్తున్నవారు, సైన్యాలను పంపాలంటున్న వారు ఈ ఇరవయ్యో శతాబ్దంలోగాక, ఏ పదొమ్మిదో శతాబ్దంలోనో ఏ పంథొమ్మిదో శతాబ్దంలో నోవుండి మాట్లాడుతున్నట్లు కన్పిస్తోంది. ప్రకృతి పరిస్థితులలో సంబంధం లేని, అసంగతమైనవనులు ఇప్పుడు జరుగుతున్నాయి. మాటలు విన్పిస్తున్నాయి అన్నారు.

పశ్చిమ ఆసియా విదేశీ సైన్యాలు ఉనికివల్ల అక్కడ ప్రబలుతున్న వైమనస్యాన్ని త్వరలో పర్యవసానం చెయ్యకపోతే ప్రమాదం జరగ గలదని గూడా శ్రీ లాల్ హెచ్చరించారు. ఆ ప్రాంతానికి సమితి సైన్యాలను పంపాలవడం, అక్కడ సమితి ఏదో చెయ్యాలవడం. సమితి ప్రణాళికే పూర్తిగా విరుద్ధం అని చెప్పారు. అరబ్ జాతీయవాదాన్ని నొక్కి వేయడానికి ఎటువంటి ప్రయత్నము చేయడం అంటే. మనిషి మనం కెన్ను తీసుకోవడమే అవుతోందని విశదం చేశారు.

నేటి ఈ చర్చలో జోర్డాన్ ప్రతినిధి శ్రీ రిఫాయ్ ఫాన్మోజా ప్రతినిధి డా॥ టెంగ్సు సియాంగ్ రుమేనియా విదేశాంగ మంత్రి శ్రీ అవ్రామ్ బుకాక్సు గ్రీసు ప్రతినిధి శ్రీ క్రిస్టియాన్ పాలమాస్, ఇండోనేషియా ప్రతినిధి డా॥ ఆలీశాస్త్రామిజోయో, ఇరాక్ విదేశాంగ మంత్రి డా॥ అబుల్ జచ్చార్ జుమర్ద్ ఆఫ్ఘన్ ప్రతినిధి శ్రీ అబుల్ రహ్మాన్ ఫజ్వాక్‌లు పాలాన్నారు. ఒక్క జోర్డాన్ ప్రతినిధి, చాంగ్ ప్రతినిధి తప్ప తక్కిన అందరు లెబనాన్ నుంచి అమెరికా సైనాలు జోర్డాన్‌నుంచి బ్రిటన్ సైన్యాల ముందు వైతొలగవలసిందే నన్నారు.

కెరళ విద్యాబిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

అనాక్షేపణీయంగా వుంటే లభించే అవకాశం

న్యూఢిల్లీ, ఆగస్టు 19: ఇవ్వాళ రాజ్యసభలో కమ్యూనిస్టు సభ్యులు కేరళ విద్యాబిల్లుకు రాష్ట్రపతి ఆమోదంగూర్చి హామీపొందాలని విఫల ప్రయత్నాలు చేశారు.

శ్రీ భూపేశ్ గుప్తా, తదితర కమ్యూనిస్టుసభ్యుల ప్రశ్నల పరంపరకు సమాధానంగా "బిల్లు అనాక్షేపణీయంగా వుంటే ఆమోదం లభించవచ్చునని" మాత్రం విదేశీయ వ్యవహారాలమంత్రి చెప్పారు.

జాతీయ భీమా సంస్థ

లోక్‌సభలో చర్చ

న్యూఢిల్లీ, ఆగస్టు 18: చాగ్లాసంఘం నివేదికను పురస్కరించుకొని, జాతీయ జీవిత భీమాసంస్థ చట్టంలో 25-(1) సెక్షన్ సవరించడం మంచిది అని ఆ సంస్థ ప్రభుత్వానికి సిఫార్సు చేసినట్లు ఉప ఆర్థికమంత్రి శ్రీమతి తారకీశ్వరి సిన్హా నేడు లోక్‌సభలో తెలియజేశారు.

భీమాసంస్థవారు ఇంకా మరికొన్ని సిఫార్సులను గూడా చేశారు గాని, ఆ సిఫార్సుల వివరాలను గురించి, శ్రీమతి సిన్హా గాని, ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ గాని, ఏమీ మాట్లాడలేదు. ఆ వివరాలను గురించి సభ్యులు అడిగా, ప్రభుత్వం వాటిని అన్నింటిని పరిశీలించేదాకా వేచి ఏమీ చెప్పడానికి వీలు లేదని శ్రీ మొరార్జీ అన్నారు.

రాజస్థాన్‌లో చిన్న జాగీర్లకు పరిహారం

ప్రధాని సలహా కోరిన వైనం

న్యూఢిల్లీ, ఆగస్టు 19: రాజస్థాన్‌లో జాగీర్లమంద్రు చేసిన ఫలితంగా చిన్నచిన్న జాగీర్దార్లకు చెల్లించవలసిన పరిహారం విషయంలో సలహా ఇవ్వవలసిందిగా భూస్వామి సంఘ ప్రతినిధులూ, రాజస్థాన్ ముఖ్యమంత్రీకూడా తమను కోరారని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ఇవ్వాళ లోక్‌సభలో తెలియజేశారు.

ఈ విషయాన్ని సమరులచేత సాకల్యంగా పరిశీలన చేయించినతర్వాత తమ సలహా ఇవ్వటానికి తాము అంగీకరించినట్లు ప్రధాని చెప్పారు.

ప్లానింగ్ కమిషన్‌లో ఇటువంటి విషయాలను సామాన్యంగా పరిశీలిస్తూ వుండే కొందరు ప్రత్యేకోద్యోగులను ఈ విషయంకూడా పరిశీలించవలసిందిగా తాము కోరారనీ, వారి నివేదిక అందటంతోటే తాము కూడా యోచించి తమ నిర్ణయం తెలియచేస్తారనీ కూడా శ్రీ నెహ్రూ చెప్పారు.

సోషలిస్టు పార్టీలో విభేదాలు

రచ్చకు ఈడ్చాలని పోటీవర్గ నిశ్చయం

న్యూఢిల్లీ, ఆగస్టు 18: పార్టీలో అంతరంగిక స్వేచ్ఛకోసం, ఒక పామ్యవాదపక్షం ఏర్పాటుకోసం బహిరంగ ప్రచారం కొనసాగించాలని సోషలిస్టు పార్టీలో పోటీవర్గానికి చెందిన ప్రముఖులు కొందరు నిశ్చయించారు.

పాలుసరోజుల సమావేశానంతరం ఇందునిమిత్తం శ్రీ బిపిన్ పాల్‌దాసు సమావేశకర్తగా 16 మంది సభ్యులతో ఒక సంఘాన్నికూడా ఏర్పాటుచేశారు.

సమావేశ నిర్ణయాలను వెల్లడిస్తూ లోక్‌సభలో సోషలిస్టు గ్రూపు నాయకుడు శ్రీ పి. వి. జి. రాజు, శ్రీ దాసు పార్టీ నుండి శ్రీ యుతులు రామారాయణ్ త్రిపాఠి, ముల్కా గోవిందరెడ్డి గార్లు బహిష్కరణపార్టీ విద్రోహులకు వ్యతిరేక చర్యఅని చెప్పారు.

పార్లమెంటు సభ్యుల అరెస్టు సమాచారం

సభాపతికిపంపే టెలిగ్రాంలలో పూర్తిగా తెలపాలి

న్యూఢిల్లీ, ఆగస్టు 18: పార్లమెంటు సభ్యుల అరెస్టుగురించి సభాపతికి టెలిగ్రాంలు పంపేవారు పూర్తిసమాచారం తెలపాలని, సంగతులు సరిగా తెలియకుండా సందిగ్ధాస్పదంగా టెలిగ్రాంలు పంపరాదని ప్రభుత్వం ఆదేశించడం మంచిదని సభాపతి శ్రీ అనంతశయనం అయ్యంగారి ఇవ్వాళ లోక్‌సభలో చెప్పారు.

ఇందూలాల్ యాజ్ఞిక్, కర్ణదాస్ పార్మార్, పురుషోత్తం పటేల్‌ల అరెస్టుపై తమకు అందిన టెలిగ్రాంలను సభాపతి, సభలో చదివి, ఇవి సరిగా లేవని అన్నారు. పటేల్ అరెస్టుకు సంబంధించిన టెలిగ్రాంలో, పటేల్‌ను అరెస్టు చేసినతరువాత వదిలిపెట్టారో లేదో స్పష్టంగా తెలపలేదు.

"పార్లమెంటు సభ్యుల అరెస్టువిషయమై ఈమాదిరిగా సందేశాలుపంపేవారందరూ పూర్తిసమాచార మివ్వాలని దేశీయాంగమంత్రి ఉత్తర్వుచేస్తారని ఆశిస్తున్నాను. ఇందులో మాదిరిగా (పటేల్ అరెస్టుకు సంబంధించిన టెలిగ్రాం) గాకుండా టెలిగ్రాంలలో భావస్పష్టంగా పూర్తి సమాచారం తెలిపేదిగా ఉండాలి" అని సభాపతి అన్నారు.

రాష్ట్రేతరాంధ్రులకు విద్యా సౌకర్యాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 16 ఒరిస్సా, బీహారు, మధ్యప్రదేశ్, పశ్చిమబెంగాల్‌లలో ఆగ్నేయ రైల్వేలలో పనిచేస్తున్న ఆంధ్రులు విద్యాసౌకర్యాలులేక పడుతున్న ఇబ్బందుల గురించి రైల్వేల ఉపమంత్రి శ్రీ యస్. వి. రామస్వామికి ఢిల్లీ ఆంధ్ర మహాసభ కార్యదర్శి శ్రీ లంకా సత్యం, రాష్ట్రేతరాంధ్ర మహాసభ ప్రతినిధి శ్రీ సదానందమూర్తి నేడు నివేదించారు. ఈ నెల 30 వ ఖర్గపూరు వచ్చినపుడు ఈ విషయం పరిశీలిస్తామని మంత్రి హామీ నిచ్చినట్లు తెలుస్తున్నది.

వస్త్రవ్యాపారం పరిస్థితులు

లాల్ బహదూర్ శాస్త్రి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 19: ఈమధ్య వస్త్రాలమీద ఎక్సైజు సుంకాన్ని తగ్గించినందువల్ల మంచిఫలితం కల్గిందని, మిలంగా గుడ్డల ధరలు తగ్గాయని వాణిజ్య పరిశ్రమలమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి లోక్‌సభకు తెలియజేశారు.

ఆ పన్నును తగ్గించిన అనంతరం 20 వేల చేనేతవస్త్రం చెలుబడి అయినట్లు ఆయన వెల్లడి చేశారు.

అంతేగాక, ఈ పన్నును తగ్గించకపోతే మిలులను మూసేస్తామని బెదిరించినవారు, ఆ తర్వాత, ఆ బెదిరింపులను ఉపసంహరించు కున్నారని, ఇప్పుడు మిల్లులన్నీ అనుకుంటున్నాయని గూడా శ్రీ శాస్త్రి చెప్పారు.

జెస్సప్ కంపెనీ వ్యవహారాలు

కేంద్రపరిశ్రమల మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 19: జెస్సప్ కంపెనీని జాతీయం చేయవలసిన అవసరం లేదని భారతప్రభుత్వం భావించినట్లు పరిశ్రమలమంత్రి శ్రీ మనూభాయి షేశాయి ఇవ్వాళ లోక్‌సభలో చెప్పారు.

శ్రీమతి పార్వతీకృష్ణన్ ప్రశ్నకు సమాధానంఇస్తూ పరిశ్రమల అభివృద్ధి, క్రమీకరణ చటంక్రింద యాజమాన్యాన్ని స్వీకరించటమే అందుకు కారణమనీ, భారతప్రభుత్వం యాజమాన్యాన్ని తీసుకున్న తరువాత ఉత్పత్తి, కంపెనీ పరిపాలన బాగుపడే సూచనలు కనిపిస్తున్నాయని మంత్రి తెలియజేశారు.

ఈ కంపెనీ కార్మికుల కోర్కెలను సానుభూతితో పరిశీలిస్తున్నట్లుకూడా ఒక అనుబంధ ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు.

బ్రిటిష్ అణ్వస్త్ర పరీక్షలు

అంతర్జాతీయ మహాసభ అధిక్షేపణ

టోకియో, ఆగస్టు 18: పసిఫిక్ ప్రాంతంలో అణ్వస్త్ర పరీక్షలు పునః ప్రారంభించడానికి బ్రిటన్ సంకల్పించడాన్ని అధిక్షేపిస్తూ జాపాన అణ్వస్త్ర వ్యతిరేక అంతర్జాతీయ మహాసభ తీర్మానం ఏకగ్రీవంగా తీర్మానించింది.

క్రిస్మస్ ద్వీపంలో ఏర్పాటు చేసిన అణ్వస్త్ర పరీక్ష కార్యక్రమాన్ని తిరిగి త్వరలోనే ప్రారంభించడం జరుగుతుందని బ్రిటన్ రక్షణశాఖ గతరాత్రి ప్రకటించింది.

అంతర్జాతీయ మహాసభ ఆగస్టు 15వ తేదిని ఇక్కడ ప్రారంభమైంది. 17 దేశాల ప్రతినిధులు ఈ మహాసభలో పాల్గొంటున్నారు.



Printed and Published for Nageswara Rao Estates (private) Ltd., by S. Radha Krishna at The Andhra Patrika Press 6 & 7 ThambuChetty St., Madras-1. Editor S. Sambhu Prasad.